
ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోని ముందంజ 8లో...



నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 13, నవంబర్ 2025 16 పేజీలు


# అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా...



- దేశంలోనే అత్యధికంగా 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు
- 200 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం
- 42.63 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి
- ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే ప్రభుత్వ లక్ష్యం
- జాబ్ మేళా ద్వారా 4,500 మందికి ఉద్యోగ అవకాశాలు
- మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

2లో..

*గరిడేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టటమే లక్షగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మంత్రి గరిడేపల్లి మండలంలోని 42 కోట్ల 63 లక్షల విలువగల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, పూర్తయిన పనులను ఆయన ప్రారంభించారు.



## పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

9లో...

**ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం 2005 ను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.




## నల్లగొండ బాధితులతో సిఎం ఇంటిని ముట్టడిస్తాం

3లో...

**జాగృతి అధ్యక్షురాలు కవిత అల్టిమేటం**

*నల్గొండ ప్రతినిధి నవంబర్ 12, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాంతాల్లో భూసేకరణ చేసిన 17 ఏళ్లు అవుతోందని, భూమి ఇచ్చిన వారి పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల భూ సేకరణలో భూములు పోగొట్టుకున్న వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తామని కూడా ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు.



## ధాన్యం కొనుగోలు సవ్యంగా పూర్తిచేయాలి

8లో...




**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

*నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ 12.*

బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం . నిర్వహించి మాట్లాడుతూ అకాల వర్షాలు ,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం

## ఫారెస్ట్ అధికారులపై దాడి

8లో...



# అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా....

## మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 200 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం

## 42.63 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే ప్రభుత్వ లక్ష్యం

## దేశంలోనే అత్యధికంగా 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు

## జాబ్ మేళా ద్వారా 4,500 మందికి ఉద్యోగ అవకాశాలు

*గరిడేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టటమే లక్ష ్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మంత్రి గరిడేపల్లి మండలంలోని 42 కోట్ల 63 లక్షల విలువగల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, పూర్తయిన పనులను ఆయన ప్రారంభించారు. మండలంలోని గడ్డిపల్లిలో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు గడ్డిపల్లి నుంచి పాఠశాల వరకు 8 కోట్ల 28 లక్షలతో చేపడుతున్న బి టి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పొనుగోడు గ్రామంలో మూడు కోట్ల 15 లక్షలతో పొనుగోడు నుంచి అప్పన్నపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు, మెయిన్ రోడ్డు నుంచి పాత బస్టాండ్ వరకు 50 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు, మల్లయ్య గూడెం నుంచి పాత నేరేడుచర్ల వరకు 70 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పొనుగోడు ఊర చెరువులో పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం అందించిన చేప పిల్లలను వదిలారు. మండల కేంద్రమైన గరిడేపల్లి నుంచి అలింగాపూర్ వరకు 30 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైతులకు వరి పంట కోసం సాగునీటిని ఎలాంటి అవాంతరాలు లేకుండా విడుదల చేసే అవకాశం కలిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరు అందించే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా అత్యధిక వరి పంటను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రకెక్కిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 150 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలో చరిత్ర సృష్టించింది అన్నారు. దీంతోపాటు దేశంలో మరెక్కడా లేని విధంగా 24 వేల కోట్లతో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల లోపు వాడుకున్న కరెంటు వినియోగదారులకు ఉచితంగా అందించడం లాంటి మంచి పనులతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల్లో ప్రజలకు మేలు చేసే విధంగా అద్భుతమైన పాలనను రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రధానంగా విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, రహదారులు, విద్యుత్ విషయాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి :గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ఉత్తమ్ మార్గమధ్యలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలోని తేమశాతం పరిశీలన చేసే యంత్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఇటీవల వచ్చిన తుఫాన్ తో ఎంతోమంది రైతుల పండించిన ధాన్యం తడిసిపోయాయని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు దాన్యం అమ్మిన 48 గంటల్లో మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందించే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించేందుకు రైతుల కోసం 25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సేకరించిన ధాన్యాన్ని ఎఫ్ సి ఐ నిబంధన మేరకు 17 శాతం కంటే తక్కువ తేమశాతం ఉండేవిధంగా అధికారులు ధాన్యాన్ని సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, పి.ఆర్ ఈ ఈ వెంకటయ్య, డి ఈ రమేష్, మత్స్యశాఖ అధికారి నాగుల్ నాయక్, గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత, నియోజకవర్గ నాయకులు అరుణ్ కుమార్ దేశముఖ్, సాముల శివారెడ్డి, జల్ది రవికుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బచ్చలకూరి మట్టయ్య, నాయకులు మూలగుండ్ల సీతారాం రెడ్డి, కటకం రమేష్, గుండు రామాంజిగౌడ్, బాల్ దూరి సందీప్, పరమేష్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, రాయినిగూడెం, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెండెం ముత్యాల గౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శకుంతలా దేవి, విజయలక్ష్మి ్మ,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రజిత తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ

*చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :*



మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పెద్ద చెరువులో బుధవారం ఆయన మత్స్యకారులు, నాయకులతో కలిసి లక్షా 49వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వంద శాతం సబ్సిడీతో అమలు చేస్తోందన్నారు. మత్స్యకారులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కావాలి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నర్సింహ గౌడ్, అంశల సత్యనారాయణ, అంతటి రాజు, గుర్రం జంగయ్య, పిట్టల స్వామి, రైతులు, మత్స్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి





**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త:** మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం లక్ష ్యంగా ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో పెద్ద చెరువు వద్ద జిల్లా మత్స్య సహకార శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత చేప పిల్లలను మండలంలోని పలు గ్రామాల మత్స్య పారిశ్రామిక సంఘాల అధ్యక్షులకు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం మత్స్యకారులకు వందశాతం రాయితీతో చేప పిల్లలను అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, మత్స్యకారుల సంఘాలు బలపడుతూ ఆర్థికంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది అని తెలిపారు. ముఖ్య మంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా మత్స్య కారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, చెరువులను పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువల ద్వారా నింపేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం రైతులు, మత్స్యకారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. మండలం లోని వివిధ గ్రామాల మత్స్య పారిశ్రామిక సంఘాలకు మొత్తం 11 లక్షల చేప పిల్లలు (బొచ్చ, రవ్వ, బంగారు తీగ) పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ చింతారెడ్డి ప్రియాంక, రేణుక, అలీ, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు కావలి శ్రీనివాస్, ఉప్పరబోయిన స్వామి, బుంగపట్ల తిమ్మయ్య, నీలం లింగస్వామి, బోయ నరసింహ, అన్నెబోయిన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ బాధితులతో సీఎం ఇంటిని ముట్టడిస్తాం





**నల్గొండ టౌన్ నవంబర్ 12, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కిష్టరాయినిపల్లె, నెల్లికల్ ప్రాంతాల్లో భూసేకరణ చేసిన 17 ఏళ్లు అవుతోందని, భూమి ఇచ్చిన వారి పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల భూ సేకరణలో భూములు పోగొట్టుకున్న వారి కుటుంబంలో వారికి ఉద్యోగం ఇస్తామని కూడా ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. ఇన్నేళ్ల పాటు నిర్వాసితులకు భూమి లేదు, ఉద్యోగం లేకుండా ఉంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని, ఈ విషయం ప్రభుత్వానికి అర్థం కాకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డ్ పరిశీలనతో పాటు స్థానికంగా వివిధ రంగాల మేధావులతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాగృతి అధ్య క్షురాలు కవిత మాట్లాడుతూ..బంగారు తెలంగాణ అంటే మారాల్సింది పేదల జీవన పరిస్థితులనికృష్ణా నది నీళ్లు తేవటంలో సీఎం రేవంత్ రెడ్డి ఇలాగే అలసత్వం వహిస్తే నిర్వాసితులతో కలిసి ఆయన ఇంటి ముందు ధర్నాకు పిలుపునివ్వడం ద్వారా ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. నిర్వాసితుల బాధ వర్ణనాతీతంగా ఉందని, ఏడ్చేందుకు కన్నీళ్లు కూడా లేనంత దయనీయంగా ఉంది వాళ్ల పరిస్థితి అన్నారు. నల్గొండ జిల్లా అంటేనే ఎంతో చరిత్ర కలిగిన జిల్లా, రాజ్యాలు, ప్రజా ఉద్యమాలు, విప్లవాత్మక ఆలోచనలు కలిగిన ప్రాంతమని ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే ఒకప్పుడు బౌద్ధం, జైనంతో పాటు అద్భుతమైన ఆలోచ న సరళి కలిగిన జిల్లా. ఉమ్మడి రాష్ట్రంలో మా ఇక్కడి చరిత్రను గుంటూరుకు తీసుకెళ్లారు. ఉద్యమం సమయంలో దీనిపై మేము పోరాటం చేశాం. నాగార్జున కొండ వద్ద ఉన్న స్థూపా న్ని కూడా గుంటూరు కు తీసుకెళ్లారు. పానగల్ లో ఉన్న ఎన్నో విగ్రహాలను అక్కడకు తీసుకెళ్లారు. తెలంగాణ వచ్చాక కూడా అవన్నీ రిటర్న్ రాలే. జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ చరిత్ర కాపాడుకునే ప్రయత్నం జరుగుతుంది. మేము ఇక్కడి చరిత్ర తెలుసుకునే క్రమంలో 60 వేల ఏళ్ల చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని తెలిసింది. పచ్చల, ఛాయ సోమేశ్వరం ఆలయాలు ఇక్కడ ఉన్నా యి. ఇంకో పక్క సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. సాయుధ రై తాంగ పోరాటం చేయని ఇళ్లు ఇక్కడ లేదు. ఆనాటి ఉద్యమకారులు మల్లు స్వరాజ్యం ను ఇటీవలే మనం కోల్పోయామని కానీ ఇప్పటికీ కూడా జిల్లాలో అదే చైతన్యం ఉందన్నారు. ఆలోచనపరులు, చైతన్య వంతులు కలిగిన జిల్లా అని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి నియోజకవర్గం లో అన్ని ప్రాంతాలు తిరిగాను. హుజుర్ నగర్ లో సిమెంట్ ఫ్యాక్ట రీలలో కొలువు కోసం కొట్లాట అనే కార్యక్రమాలు చేశాం. ప్రతి మండల కేంద్రంలో బతుకమ్మ ఎత్తుకొని నేను తిరిగాను. అలాంటి ఈ జిల్లాకు ఇప్పుడు జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వచ్చామన్నారు.మరి బీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెండేళ్లు పన్నెండేళ్లలో కృష్ణానది నీళ్లు తెచ్చుకున్నామా ఆలోచన పరులు ఆలోచించాలి. నాగార్జున సాగర్ డ్యామ్ ఇక్కడే కన బడుతుంది. కానీ చుట్టు ఉన్న ఐదు మండలాలకు నీళ్లు రావు. నెల్లికల్లు ప్రాజెక్ట్ పూర్తైతే 5 మండ లాలకు నీళ్లు వస్తాయి. కానీ ఇప్పటి వరకు ఎవరు పూర్తి చేయలేదు. బీఆర్ఎస్ ను ఇదే అంశంలో విమర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. నియోజిక వర్గాల పు నర్విభజన అయితే రాష్ట్రంలో 65 నుంచి 69 మంది ఆడబిడ్డలు చట్ట సభల్లోకి వస్తారు. గతంలో మేము లీడర్ అనే ప్రోగ్రామ్ చేశాం. ఇప్పు డు కూడా నాయకత్వానికి సంబం ధించి ఆడబిడ్డలకు ట్రైయినింగ్ ఇ స్తాం.జిల్లాల్లో నాయకులను తయారు చేసి వారిని ఎంపావర్ చేస్తాం. దీర్ఘకాలిక, తక్షణ సమస్యలు ఇలా రెండింటిపై పోరాటం చేసేలా మా ప్ర ణాళిక ఉంటుంది. జనంబాటకు జ ర్నలిస్టులు, డిజిటల్ మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారు. ఎక్కడికి వెళ్లిన తమ ఇంటి ఆడబి డ్డ మాదిరిగా హారతి ఇస్తూ ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. వారం దరికీ నా ధన్యవాదాలు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవటమే మా లక్ష్యం. ప్రాజెక్ట్ ల వ ద్ద నిర్వాసితుల పరిస్థితి దయనీ యంగా ఉంది. మీ ఉమ్మడి జిల్లా మంత్రులు ప్రజల వద్దకు వెళ్లి వారి దుఖాన్ని చూడాలని కోరుతున్నా. తప్పు బీఆర్ఎస్ చేసినా, కాంగ్రెస్ చేసినా తప్పు తప్పే. బీఆర్ఎస్ త ప్పు చేస్తేనే కాంగ్రెస్ ను గెలిపించా రు. మీరు తప్పు చేస్తే వేరే వాళ్లను గెలిపిస్తారు. అందుకే ప్రభుత్వం తక్ష ణం ప్రజా సమస్యలపై స్పందించా లి. జూబ్లీహిల్స్ ఎన్నికలు రెఫరెం డం అని సీఎం చెప్పుకున్నారు. కానీ అక్కడ ఎవరు గెలిచినా ఫరక్ పడదు. 15 రోజులు మాత్రం రాజకీ య పార్టీలకు ఎంటర్ టైన్ మెంట్ అయ్యింది. ప్రజల సమస్యలు వీస మెత్తు కూడా తీరవు. జూబ్లీహిల్స్ ఎన్నికలు పూర్తవటం నాకు సంతోషంగా ఉంది. కనీసం ఇప్పుడైనా అ ధికారపక్షం, ప్రతిపక్షం ప్రజల సమ స్యలపై దృష్టి పెడుతుంది. నల్గొండ లో కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు. మరో 30 ఏళ్లలో జనాభా డ బుల్ అవుతుంది. రోగాలు పెరుగు తాయి. ఇక్కడి మంత్రి గట్టిగా అడిగి పనిచేయించు కునే నాయకుడని మేము అనుకుంటున్నాం. మరి మంత్రి నల్గొండలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయటం పై దృష్టి పెట్టాలి. ఇక ఈ ప్రాంతంలో చాలా సమస్యలు మా దృష్టి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం మా నా య కులంతా పనిచేస్తాం. ఇక పత్తి రైతు పరిస్థితి దయనీయంగా ఉంది. 20 శాతం తేమ ఉన్న సరే పత్తి కొనుగోలు చేయాలి. ఎకరానికి 7 క్వింటాళ్లే కొంటామన్న రూల్ తీసేయ్యాలి అన్నారు. ఇప్పటికే ఈ సమస్యపై వ్య వసాయ మంత్రి, కేంద్ర మంత్రికి లేఖ రాశామని కవిత భావోద్వేగంతో మీడియా సమావేశంలో మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ ఇస్మా యిల్, నవీన్ తదితరులున్నారు.

# కవిత్వానికి కొత్త దిశ చూపిన కలల సందుక

**చిట్యాల రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:** బలమైన భావప్రకటన, సున్నితమైన కవిశిల్పం సమన్వయంతో సమ సమాజం కాంక్షి ంచే కవిత్వాన్ని సృష్టించిన డా. మండల స్వామి రచనలు తెలుగు సాహిత్యానికి నూతన దిశను చూపాయని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన దివంగత కవి డా. మండల స్వామి ఇటీవల రచించిన కలల సందుక కవిత్వ సంపుటిని మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖ సాహితీవేత్త డా. నాళేశ్వరం శంకరం, సంస్కృత ఆంధ్ర పండితుడు మోత్కూరి నరహరిలతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్వామి కవిగా, రచయితగా, కథకుడిగా, పరిశోధకుడిగా బహుముఖ ప్రతిభ కనబరిచారని, మరికొంత కాలం బతికి ఉంటే తెలుగు సాహిత్యం మరింత సుసంపన్నం అయ్యేదన్నారు. వృత్తిదారుల జీవనశైలిని సాహిత్యంలో నిలిపారని, చిన్న వయసులోనే గురువులు గర్వించే స్థాయికి ఎదిగిన మండల స్వామి సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన సృజన సాహితీ మిత్రులు అభినందనీయులు అన్నారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్. బాలాచారి, డా. తండు కృష్ణకౌండిన్య, వేముగంటి మురళీకృష్ణ, ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్, డా. సాగర్ల సత్తయ్య, డా. ఉప్పల పద్మ, డా. కనకటి రామకృష్ణ, గడ్డం శ్రీను, బండారు శంకర్, కొండేటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఇంటర్నెట్ సెంటర్‌లో చోరీ

**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మంగళ వారం రాత్రి ఓఇంటర్నెట్ సెంటర్లో చోరీ జరిగింది. వివరాలిలా వున్నాయి... చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గోపగోని శేఖర్ గ్రామంలోని సర్వీస్ రోడ్డులో ఇంటర్నెట్ సెంటర్ ను నిర్వహిస్తు న్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి ఇంటర్నెట్ సెంటర్‌కి తాళం వేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగిలిపోయి ఉండటాన్ని గమనించాడు. లోపలికి వెళ్లి చూసేసరికి క్యాష్ కౌంటర్ లో ఉంచిన రూ.10,000 నగదు చోరీ అయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఏఎస్ఐ వెంకటయ్య తన సిబ్బంది, క్లూస్‌టీమ్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చలి తీవ్రత నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రానున్న రోజులలో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నందున వెంకటాపూర్ మండల ప్రజలు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉంటూ చలిని తట్టుకునే విధంగా దుస్తులు ధరించాలని, అదేవిధంగా ఆస్తమా ఇతర శ్వాసకోశ వ్యాధుల చే బా ధ ్ వ డ ం త ం న్న వా ర ం వీలైనంతవరకు చలికి ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి తగు చికిత్స తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

**BEFORE THE HON'BLE VII SENIOR CIVILJUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**

O.S. NO. 1391 OF 2025

BETWEEN:
**Y L N Prasad& 2 Others** ...Plaintiffs
AND
**All Concerned & 3 Others** ...Defendants

**NOTICE ISSUED TO ALL CONCERNED**

Please note that,
The Plaintiffs have filed a suit bearing O.S. No. 1391 of 2025 on the file of the ***Hon'ble VII Senior Civil Judge, City Civil Court, At Hyderabad***, seeking to declare the Plaintiffs 1 to 3, as the only Legal Heirs of Late Y. Vagdevi and consequently declare the Plaintiffs 1 to 3 as the Successors and possessors of the Suit Schedule Properties.
The said matter is posted on **23.12.2025** for filing objections, if any. Therefore, any person or persons having any objection or claim in respect of the said matter are hereby informed to appear before the ***Hon'ble VII Senior Civil Judge, City Civil Court, At Hyderabad*** at **10:30 A.M.** on **23.12.2025**.
In the event of non-appearance, the matter will be decided in your absence.

**SUIT SCHEDULE PROPERTIES**

**SUIT SCHEDULE PROPERT-A**

All that the Semi-finished Residential Flat No. 503 on Fifth Floor of "LAKSHMI SRI SAI NIVAS" admeasuring 1906 sq.ft., including common areas and car parking together with Undivided Share of Land admeasuring 35 sq.yds., out of 1200 sq.yds., in premises bearing Municipal No. 2-2-20/20 on Plot No. 10, in Survey No. 48/1, Block-D, situated at D.D Colony, Bagh Amberpet, Hyderabad, and the said flat is bounded by:
North : Open to Sky & Corridor
South : Open to Sky
East : Corridor
West : Open to Sky

**SUIT SCHEDULE PROPERT-B**

Flat No.206, consisting built up area of 1100 sft, in First Floor of the residential complex "SAI KALYAN APARTMENTS", constructed in Schedule Property A with an undivided share of 40 Sq. yds or 33.44 Sq.mtrs, out of it's total land area of 1042 Sq.yds or 33.44 Sq. mtrs, out of it's total land area of 1042 Sq. yds or 871.11 Sq.mtrs, and the said Flat is bounded by :
North : Open space of the Complex,
South : Corridor,
East : Open space of the Complex,
West : Open space of the Complex

**SUIT SCHEDULE PROPERT-C**

All that land in Sy. No. 942, Plot No. 17, Plot No. 23, 24, Extent: 400.500 Sq. Yds. situated at Kodada Village, Kodada Mandal, Suryapet District, 508 206.
North : Road
South : Plot No. 25
East : Road
West : Plot No. 21

**MADHURYA DEEKONDA**
**ADVOCATE**
G Block-504, Jal Vayu Towers, Kavadiguda, Hyderabad, 500080
**Cell. No: +91 7893678928**

## ఆయిల్ పంప్ సాగు పై అవగాహన సదస్సు



*కొండమల్లేపల్లి, 12 నవంబర్, ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల పరిధిలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు పై పెల్లి పాకల గ్రామంలోనీ రైతు వేదికలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రవి నాయక్ ,పతంజలి కంపెనీ ప్రతినిధులు పాల్గొని రైతులకు ఆయిల్ పంటపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని వరికంటే ఎక్కువ లాభం పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా అంతర్గత పంటలు వేసుకొని అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. ప్రతినెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ ఫాం అని, ప్రభుత్వం ఈ పంట సాగుకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులు పంట సాగుకు ముందుకు రావాలని అన్నారు. ఈ పంటలో మార్కెట్ సమస్య ఉండదని అధిక నికరదాయం వస్తుందని, ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్స్ ను సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో అధ్యక్షుడు డా,,వేణుధర్ రెడ్డి ,హార్టికల్చర్ ఆఫీసర్ రవి నాయక్, పతంజలి కంపెనీ ప్రతినిధులు వంశీ, ఎంఏవో జానకి రాములు, ఏ ఈ ఓ లు సురేష్, మల్లేష్, మాధురి, సెక్రటరీ పల్లా తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు అమర్ సింగ్, రాజు, గ్యార శీను, రైతులు, పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందించాలి..ఏడీఏ సతీష్,



*కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :*

యాసంగి సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని కూసుమంచి డివిజన్ ఏడీఏ సతీష్, మండల వ్యవసాయాధికారిణి వాణి విత్తన డీలర్లకు సూచించారు. బుధవారం కూసుమంచి రైతువేదికలో డీలర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. యాసంగి ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్స్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, డీలర్లు పాల్గొన్నారు.

## సిఎస్ఐ భూముల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదు: మాదిరిపురం సీఎస్ఐ పాస్టేట్ కమిటీ సభ్యులు

*తిరుమలాయపాలెం, నవంబర్ 12(ప్రభాత వార్త)*

డోర్నకల్ బిషప్ అజరయ్య మినిస్ట్రీస్ పరిధిలోని సిఎస్ఐ భూములను కాపాడాలని కోరుతూ బిషప్ కే.పద్మారావు కాలనీ వాసులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మహమ్మదాపురం గ్రామపంచాయితి శివారు మాధిరిపురం సిఎస్ఐ సంఘానికి చెందిన భూములను మహబూబబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందన దామోదర్ రెడ్డి అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి గతంలో కబ్జా చేసే ప్రయత్నం చేయగా సంఘస్తులు అడ్డుకున్నారు.అనంతరం ఇటీవల మరోసారి సంఘానికి సంబంధించిన సెయింట్ బిషప్ అజరయ్య ఎయిడెడ్ స్కూల్, హాస్టల్,కాసా భవనంతో పాటుగా వాటి తాలూకు భూముల పై కన్నేసిన దామోదర్ రెడ్డి జేసిబి సాయంతో మరోసారి కబ్జా చేసి ఆక్రమించే ప్రయత్నం చేయగా సంఘస్థులు,పాస్ట్రేట్ కమిటీ సభ్యులు అడ్డగించి తిరుగుబాటు చేయడంతో పరారయ్యాడు.ఈ సందర్భంగా సీఎస్ఐ పాస్ట్రేట్ కార్యదర్శి దారా వెంకటరత్నం మాట్లాడుతూ తొంభై సంవత్సరాలుగా సిఎస్ఐ పరిధిలో ఉన్నభూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు.

## అన్నదానం



*నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త :*

మండలంలోని రామాపురం, సిరిపురం, రామచంద్రపురం గ్రామాలలో అయ్యప్ప మాల దారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న అయ్యప్ప మాలాదారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తి భావాన్ని చాటుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు బండారు కవిత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చాకోలెట్స్, పట్టాలు పంపిణీ



*చిలుకూరు, నవంబర్ 12,ప్రభాతవార్త.*

చిలుకూరు మండలంలోని కట్ట కొమ్మ గూడెం( రామాపురం) గ్రామంలోని ఎం పి పి ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాల విద్యార్థులకు చాకోలెట్స్, మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు విద్యార్థులు కూర్చోవడానికి పట్టాలను రామాపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ స్వామి పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు శ్రీను స్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ మహమ్మద్ అజ్మతుల్లా, ప్రధానోపాధ్యాయురాలు ఏ,భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం లో అన్నదానం



*మునగాల, నవంబర్ 12, ప్రభాతవార్త :*

మునగాల మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ సభ్యులకు దాతల సహకారం తో ప్రతి రోజు పూజ చేసిన అనంతరం అన్న ప్రసాద వితరనిర్వహించినట్లు శ్రీను గురుస్వామి తెలిపారు. 41 రోజుల పాటు దీక్ష తీసుకున్న మాలాధారణ భక్తులకు వద్దు పూజా కార్యక్రమాలతో పాటు ఆలయం లో భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో వల్లోజు. వెంకన్న, శ్రీనివాసరెడ్డి, గడ్డం.వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక

*నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త :*



సదిశ రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు బొమ్మిడి మైతిలి, చిలకల పూజిత ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, గణిత ఉపాధ్యాయుడు ప్రకాష్ రెడ్డిని బుధవారము పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు డి. ఉపేందర్, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. గ్రామానికి, మండలానికి పేరు ప్రఖ్యాతలు




## పెరిగిన మెస్ చార్జీలు ఏజెన్సీలకు కలిగిన ఊరట

*నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త :*

నిత్యవసర వస్తువుల ధరలు ఒకవైపు కూరగాయల ధరలు మరోవైపు విపరీతంగా పెరిగాయి. కోడిగుడ్ల ధరలు కూడా పెరగడంతో మధ్యాహ్న భోజన పథక నిర్వహణ ఏజెన్సీలకు భారంగా తయారైంది. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వము ధరలు పెంచకపోవడంతో ఏజెన్సీల సభ్యులు నష్టపోతున్నారు. లాభాలు లేకపోగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు లబ్ధి జరిగేలా ధరలు పెంచడంతో ఉపశమనం పొందారు. జిల్లాలో 600 ప్రాథమిక, 76 ప్రాథమిక ఉన్నత, 182 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు 1435 ఉన్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు గాను ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్క విద్యార్థికి ప్రతిరోజు రూ. 5.45 ఖర్చు చేస్తుండగా ప్రస్తుతము ప్రభుత్వము రూ. 6.19 కు పెంచింది. ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఒక్కొక్క విద్యార్థికి రూ. 8.17 లు ఉండగా ప్రస్తుతం రూ. 9.29 కు పెంచింది. ఉన్నత పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థికి ప్రస్తుతము 10.67 రూపాయలు ఖర్చు చేస్తుండగా 11.79 రూపాయలకు పెంచింది. దీంతో కొంతమేరకు ఏజెన్సీల సభ్యులకు ఉపశమనం కలిగింది. ప్రభుత్వము వంట పాత్రలు, సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. కూరగాయలు, సరుకులు తదితర సామాగ్రి మాత్రం ఏజెన్సీల నిర్వాహకులు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసి విద్యార్థులకు పెడతారు. జిల్లాలో 43,469 మంది విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నారు. మెస్ చార్జీలు పెంచడంతో ఇక విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దుతుంది. ధరలు పెంచడంతో ఏజెన్సీల ఇబ్బందులు తొలగను న్నాయి.

## నష్టపరిహారము చెల్లించాలి

*నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త :*

వరి,పత్తి రైతులకు మద్దతు ధర లభించే విధంగా కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని ముందా తుఫాను వలన నష్టపోయిన వరి,పంట రైతులకి పత్తి పంట రైతులకి 40 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోనీ సిపిఎం కార్యాలయంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ సిసిఐ నిబంధనలు సడలించికాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలన్నారు.కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి రైతులు అగచాట్లు పడుతున్నారని,కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవసాయ సీజన్ లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు,వేర్లు నీరుతో చిచ్చు పడి,ఆకులు రాలి,కాయలు నల్లబారి పంట దిగుబడి మూడో వంతుకి పడిపోయిందని, తేమశాతం నిబంధనలు , ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన, నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని అన్నారు.వరి పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి 40 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, అధికారులు సరైన రిపోర్ట్ అందించలేదని అన్నారు.ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న,నాయకులు షేక్ లతి ఫ్ బాబు,షేక్ సైదా షేక్హుస్సేన్,పిచ్చయ్య,వీరయ్య,బొడ్డు వెంకటనారాయణ, వీరబోయిన సైదులు, కెసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్ రెడ్డి ఇంటికి కల్వకుంట్ల కవిత



హాలియా ప్రభాతవార్త నవంబర్ 12:
జన జాగృతి పర్యటనలో భాగంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం రాత్రి హాలియా పట్టణానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వర్ర వెంకట్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా కవిత తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేసిన నాటి జ్ఞాపకాలను వర్ర వెంకట్ రెడ్డి తో పంచుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను పరిణామాలను కవితకు వివరించారు. అనంతరం కవిత వర్ర వెంకట్ రెడ్డి గంగాభవాని కుటుంబ సభ్యులతో పాటు స్థానిక అభిమానులతో ఫోటోలు దిగారు.

## ఆంజనేయ స్వాములకు అన్నదానం



నిడమనూరు ప్రభాతవార్త నవంబర్12
మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎన్. సి.ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో మాల ధరించిన ఆంజనేయ స్వాములకు, అయ్యప్ప స్వాములకు బుధవారం ఆంజనేయ స్వామి ఆలయంలో మాల ధరించిన స్వాములకు అన్నవితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ధరించి ఆంజనేయ స్వాములకు భిక్ష చేసిన స్వాములు ఆదరించి నల్లగొండ ఆంజనేయులును ఆంజనేయ స్వాములు అన్న దానం చేసిన దాత ఆంజనేయ స్వాములు దీవించారు. ఈ కార్యక్రమంలో చంచల శ్రీకాంత్ స్వామి, ఈశ్వర్ స్వామి, మల్లేష్ స్వామి, రాకేష్ స్వామి, కిరణ్ స్వామి, చారి స్వామి, రవీందర్ రెడ్డి స్వామి, ఆంజనేయ స్వాములు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పెద్దవూర నవంబర్ 12 ప్రభాత వార్త
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కేంద్రంలో సన్న ధాన్యం మాత్రమే రైతులు తీసుకురావాలని, తేమశాతం 17 కలిగి ఉండాలన్నారు. రైతులు, అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాబార్డ్ అధికారి వినయ్ కుమార్, హాలియా ఏ డి ఏ సరిత, ఏఓ సందీప్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు చామల సువర్ణ, మధుకర్, స్వాతి, ఎఫ్ పి సి ఎల్ చైర్మన్ సోమకృష్ణమూర్తి, డైరెక్టర్స్ పవన్ కుమార్, మట్టపల్లి అంజిరెడ్డి, శీనా నాయక్ రైతులు పాల్గొన్నారు

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు





హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 12
నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పరిధిలో మైనర్, రాష్ డ్రైవింగ్ లపై పోలీసులు దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా మైనర్ రాష్ డ్రైవింగ్ లపై వార్తాపత్రికలలో వస్తున్న కథనాలకు స్పందించిన నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య బుధవారం తన సిబ్బందితో కలిసి గవర్నమెంట్ జూనియర్ కళాశాల, బస్టాండ్ తదితర ప్రాంతాల వద్ద లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులకు, తల్లిదండ్రుల పై కేసులు బుక్ చేస్తామని తెలిపారు. రాష్ డ్రైవింగ్ తో పాదచారులకు, ఇతర వాహనదారులకు ఇబ్బంది కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని, ఎవరైనా మైనర్, రాష్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ వాహనాలు నడిపితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## కిశోర బాలికలకు అవగాహన



హాలియా (తిరుమలగిరి సాగర్) ప్రభాతవార్త నవంబర్ 12
మండల పరిధిలో కే జి బి వి లో కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో అనుముల ప్రాజెక్టు సిడిపిఒ ఎ.సి. డి.ప.ఒ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలకు హైజిన్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత,రక్తహీనత, బాల్యవివాహాలు చేసుకుంటే వచ్చే అనర్థాల గురించి చిన్నతనంలో పెళ్లి చేసుకుంటే శరీర మానసిక ఎదుగుదల ఉండదు. ఎవరికైనా పెళ్లి జరుగుతుంటే 1098 ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. భ్రూణ హత్యలు లింగ వివక్షత ఉండకూడదని ఇలాంటి సామాజిక సమస్యలు జరిగితే కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు మరియు శిశు విక్రయాలు జరగకూడదు అక్రమ రవాణా ఇలాంటి సమస్యలు ముఖ్యంగా బాల్యవివాహాలు జరిగితే సహకరించిన అందరూ శిక్షార్హులవుతారు అని సి.డి.పి.ఓ శాంతి హెచ్చరించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలైన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు కస్తూరిబా స్కూల్ పరిధిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.వో శాంతి ఏ. సి.డి.పి.ఓ సువర్ణ సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి ౹, అంగన్వాడీ టీచర్స్ ,కే.జీ.బి వి, ఎస్.ఓ కవిత తదితరులు పాల్గొన్నారు

## నిద్రిస్తున్న వ్యక్తిపై ట్రాక్టర్ వెళ్లడంతో మృతి



నిడమనూరు ప్రభాతవార్త నవంబర్12
నిద్రిస్తున్న వ్యక్తి తలపై నుంచి ట్రాక్టర్ ట్రాలీ వెళ్లడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై ఉప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం బొక్క మంతలపాడు శివారులో జిల్లేపల్లి సైదయ్య అనే రైతు పొలంలో మంగళవారం అర్ధరాత్రి వరి కోత మిషన్ సహా యంతో ఒడ్లు కోపిస్తున్నాడు. అదే సమయంలో తమిళనాడు కు చెందిన వరి కోత మిషన్ ఓనర్ఉన బెళగన్ దక్షి ణామూర్తి అనే వ్యక్తి ట్రాక్టర్ జాలి కింద పడుకొని నిద్రపోయాడు. ఈ నేపథ్యంలో అతను పడుకున్న విషయాన్ని గమనించని ట్రాక్టర్ డ్రైవర్ పసుపులేటి నాగేశ్వరరావు కింద పడుకొని ఉన్న దక్షి ణామూర్తి ప్రమాదవశాత్తు తలపై ట్రాక్టర్ ట్రాలీ వెళ్ళనివ్వగా తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి తరలించారు. మృతిని అన్న రంగనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## శిశు దత్తత చట్ట ప్రకారం జరగాలి



త్రిపురారం, నవంబర్ 12. ప్రభాతవార్త:
. శిశువుల దత్తత చట్ట ప్రకారంగా జరగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపిశెట్టి మల్లేశ్వరి అన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ( ఐ సి డి ఎస్ ) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కాపు వారి గూడెం, లచ్య తండా అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల అమ్మకాలు శిశు అక్రమ దత్తత వల్ల కలిగే నష్టాలు, అందుకు పాల్పడే వారికి చట్టపరంగా పడే శిక్షల గురించి అవగాహన కల్పించారు. బాల్యవివాహాల జరిపిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి అక్రమ దత్తతలు శిశు అమ్మకాలు బాల్యవివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 10 98 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆడపిల్లల్ని పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే ప్రాతిపదికన అందరూ అందుకు కృషి చేయాలన్నారు. ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. శివకృష్ణ



త్రిపురారం,నవంబర్ 12. ప్రభాతవార్త:.
పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలో కీలక విధులు నిర్వహిస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ పంచాయతీ ఆపరేటర్ల ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కలకొండ శివకృష్ణ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ఆయనను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు విధినిర్వహణలో క్రమశిక్షణతో కూడిన నిబద్ధతతో పనిచేయడం, నిర్ణీత సమయంలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం ఆవశ్య కమని అందుకు ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. అనంతరం ఆమెతోపాటు కార్యాలయ, ఉపాధి హామీ ఉద్యోగులు, సిబ్బంది ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రతినిధులు మడుపు శ్రీనివాస్, చిత్రం నరేష్, భాష పాక శేఖర్, మల్లేష్,నరేష్, రాములు, శీనులతో పాటు కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఏపీవో శ్యామల, స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, ఈ పంచాయతీ ఆపరేటర్లు మంజుల తదితరులున్నారు.

## క్రీడా పోటీల్లో లూర్దు మాత పాఠశాల విద్యార్థి ప్రతిభ

తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త
తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో ఉన్న లూర్దుమాత పాఠశాల విద్యార్థి అండర్ – 14 విభాగంలో 100 మీటర్ల రన్నింగ్‌లో రాష్ట్ర స్థాయిలో పోటీకి అర్హత సాధించారు. గత రెండు రోజుల నుంచి జరుగుతున్న క్రీడా పోటీల్లో యం. చరితేజ్ ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ప్రసన్న, పీఈటి చలపతిరావు, ఉపాధ్యాయులు చరితేజ్‌ను అభినందించారు.

# డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయండి

*గట్టుప్పల్ ప్రభాతవార్త*

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నల్లగొండ జిల్లా 17వ మహాసభలు ఈ నెల 20, 21 తేదీల్లో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించబడనున్నాయి. ఈ మహాసభల కరపత్రాన్ని మండల నాయకులు, సభ్యులతో కలిసి డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1980 నవంబర్ 1, 2, 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని లూధియానాలో జరిగిన మొదటి మహాసభలో డివైఎఫ్ఐ స్థాపించబడిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి యువజన, స్థానిక సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా 1 కోటి 50 లక్షల సభ్యత్వంతో అత్యంత పెద్ద యువజన సంఘంగా ఎదిగిందని తెలిపారు. గట్టుప్పల్ మండలంలో అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టామని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా గంజాయి,



డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. మండల కేంద్రంలో అసంపూర్ణంగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మండల అభివృద్ధి పట్ల ప్రజా ప్రతినిధులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారులు కనీసం స్పందించి తాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి-వర్ధంతి వేడుకలను ఉత్సవాలుగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా, యువతను క్రీడా పోటీలకు ప్రోత్సహించేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే మూడు సంవత్సరాలపాటు జిల్లాలోని స్థానిక, ప్రజా, యువజన సమస్యలపై విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందరికీ చేరేలా ఉద్యమాలు కొనసాగుతాయని, ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణకు రూపురేఖలు సిద్ధం అవుతాయని లింగస్వామి తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు హార్దికంగా, ఆర్థికంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ, కార్యదర్శి పసుపుల ఏడుకొండలు, సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు మలిగే శివ, రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి, నాయకులు చరణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.




## శాంతి భద్రతలను ఉల్లంఘించొద్దని హెచ్చరిక

*గట్టుప్పల్, నవంబర్ 12 (ప్రభాతవార్త):*

గట్టుప్పల్ మండల పరిధిలో వివిధ కేసులు నమోదు అయ్యాయని స్థానిక పోలీసు స్టేషన్ ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పోలీసు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు మండల పరిధిలో మొత్తం 34 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. మండల ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మైనర్‌లు వాహనాలు నడపరాదని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించి చట్టాలను పాటించాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, తెలియని లింకులు, కాల్స్ ద్వారా మోసపోవద్దని తెలిపారు. అదేవిధంగా, ఇటీవల పలు ప్రాంతాల్లో దొంగతనాలు జరుగుతున్నందున, ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీలకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సంజీవరెడ్డి కోరారు. పోలీస్ స్టేషన్లో సివిల్ కేసులు పరిష్కరించబడవు అని ఆయన తెలిపారు

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

### ....హెచ్ ఓ రావుల విద్యాసాగర్

*చండూరు రూరల్,12 నవంబర్, ప్రభాతవార్త*

:. చండూరు మండలం లో గల పుల్లెంల గ్రామంలో ఉద్యాన శాఖ , పిఏసిఎస్ చండూరు ఆధ్వర్యంలో బుధవారం రైతులకుఆయిల్ ఫామ్ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు ఉంటాయని ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు. అదేవిదంగా భారత దేశం లో పెరుగుతున్న జనాభా తగ్గట్టుగా ప్రతి ఒక్కరికి ఆహారంలో నిత్య అవసరం అయిన. నూనె పంట ఇది అని అన్నారు , ఇప్పటికే మన దేశానికి సరిపడా నూనె పంటల సాగు లేక మనం ప్రతి సంవత్సరం వేల కోట్లు ఖర్చు అవుతుందని మన దేశ అవసరాలకు సరిపడా నూనె లేని కారణంగా మన దేశవ్యాప్తంగా సాగుకు అవకాశం ఉన్న చోట రైతులను ప్రోత్సహించి ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకం అందిస్తుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం కొండాపురం గ్రామం లో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయని ఇక్కడి ప్రాంత




నేలలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నందున, నీటి సౌలభ్యత ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తుందనీ 200 రూపాయలు విలువ గల మొక్కలను కేవలం 20/ లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను ఇస్తున్నట్టు తెలిపారు. డ్రిప్ పరికరాలు కూడా ఎస్సీ, ఎస్టీ రైతులకు 100!!, , బిసి రైతులకు 90!!, , ఒసి రైతులకు 80!! రాయితీ కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని ఆయిల్ పంప్ సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు పంట వేసిన తర్వాత ఈ ఆయిల్ పామ్ మొక్కలు పెంచినందుకు ఒక్కో ఎకరాకు 4,200 రూపాయలను 4 సంవత్సరాల పాటు ఇస్తుందని, రానున్న రోజుల్లో మన దేశ అవసరాలు తీరాలంటే రైతులు ఆలోచనలు చేసి ఈ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఇప్పటి కే చండూర్ మండలం లో 85 మంది రైతులు 280 ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు



చేస్తున్నారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లో 1600 ఎకరాలు సాగు అయిందని, పాల చౌడు నేలలు తప్ప నీరు ఉన్న ప్రతీ రైతు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చునని తెలిపారు, ఒక ఎకరం వరి సాగు అయ్యే నీటితో సుమారు 3 ఎకరాలకు వరకు ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు కాబట్టి ఆసక్తి ఉన్న రైతులు ముందు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని తెలిపారు, మార్కెట్ సమస్య ఉండదని ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ ఉంటుందని కాబట్టి ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికే వేసిన రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష రూపాయల నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలిపారు, ఈ కార్యక్రమం లో చండూర్ మండల ఏఓ చంద్రిక , పుల్లెంల క్లస్టర్ ఏఈవో అనూష , పిఏసిఎస్ చండూర్ సీఈవో అమరేందర్ ,చండూర్ పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, హెచ్ ఇ ఓ శ్రీను , మనోహర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇరిగి బుచ్చయ్య, నర్సింహా, నజీర్, అంజిరెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ మెటీరియల్ అందజేత



*గట్టుప్పల్ ప్రభాత వార్త, నవంబర్ 12:*

యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షకు సంబంధించిన పాఠ్యసామగ్రిని పాఠశాల గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అమృత దేవి, సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి, సేవా కార్యకర్త గుర్రం ప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ,"విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఇలాంటి విద్యా సామగ్రి ఎంతో ఉపయుక్తం. యూత్ ఫర్ సేవా సంస్థ విద్యా రంగంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవి" అని తెలిపారు.

## అయ్యప్ప స్వామికి అభిషేకం

*కొండమల్లేపల్లి, 12 నవంబర్, ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ చంద్ర వెంకటేశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం దేవాలయ పూజారులు అయ్యప్ప స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి చిట్టెటి ప్రభాకర్ రెడ్డి, పూజారులు బేరం జయప్రకాష్ శర్మ, బేరం దృత్విక్ శర్మ, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

*కొండమల్లేపల్లి 12 నవంబర్, ప్రభాతవార్త:*



ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ కళాశాలల నిర్వహకులు ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని డి ఐ ఈ ఓ దస్రునాయక్ తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఆయన వెంట సతీష్, శ్రీ శాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ల అశోక్, ఎర్రమాట గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం ఆఫీస్‌లో రాజబోయిన సైదులు అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీల అమలులో మోసం చేసిందన్నారు. హామీలు అమలయ్యేంత వరకు పోరాటానికి సిపిఎం పార్టీ సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, మన్నేపల్లి రామరావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, సంగసాని వెంకటయ్య, పాటిబండ్ల సత్యనారాయణ, గండ్రమాల ఆనందరావు, కట్టా దర్గయ్య, అనుముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సందుక కవితా సంపుటి ఆవిష్కరణ

**చిట్యాల, నవంబర్ 12, ప్రభాతవార్త,**

మండలంలోని పిట్టంపల్లి గ్రామవాసి దివంగత కవి డాక్టర్ మండల స్వామి రచించిన సందుక కవితా సంపుటిని తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రవీంద్ర భారతిలో జరిగిన ఒక కార్య క్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమైన అభివ్యక్తి చక్కని శిల్పంతో మండల స్వామి సమ సమాజాన్ని కాంక్షించే కవిత్వం రాశారని అన్నారు. కవిగా రచయితగా కథకుడిగా పరిశోధకుడిగా బహుముఖ కృషిచేసిన మండల స్వామి మరికొంత కాలం బ్రతికి ఉంటే తెలుగు సాహిత్యం సుసంపన్నమయ్యేదని అన్నారు. డాక్టర్ నాగేశ్వరం శంకర మాట్లాడుతూ మండల స్వామి వృత్తిదారుల జీవితాలను సాహిత్యంలో నిలిపారని అన్నారు. పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన జరిగిన



ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలాచారి, డాక్టర్ పందు కృష్ణ కౌండిన్య, వేముగంటి మురళీకృష్ణ, వద్దిరాజు ప్రవీణ్ కుమార్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ ఉప్పల పద్మ, డాక్టర్ కె రామకృష్ణ, గడ్డం శీను, బండారు శంకర్, కొండేటి ప్రకాష్ ఉన్నారు.




# మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మనరసింహ



**చిట్యాల రూరల్, నవంబర్ 05, ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలోని చెరువులో మత్స్యకారులతో కలిసి ఆయన ప్రభుత్వం ఉచితంగా అందించిన మూడు రకాల చేప పిల్లలను ఆయన వదిలారు. ఈసందర్భంగా లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చేపల పెంపకం ద్వారా మత్స్య కారుల జీవనోపాధి మరింత మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన సదుపాయాలు, నాణ్యమైన చేప పిల్లలు, ఆహార ధాన్యాలు, మార్కెట్ సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య, పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగార్జున యాదగిరి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొండకింది అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దుల మహేష్ యాదవ్, మత్స్యగిరి, రాము, శ్రీశైలం, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో బహుమతి

**డిండి, నవంబర్ 12, ప్రభాతవార్త,**



డిండి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న ముంత రాకేష్ కు తెలంగాణ సారస్వత పరిషత్, హైద్రాబాద్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో ద్వితీయ బహుమతి లభించింది. పర్యావరణం అనే అంశంపై చిత్రాన్ని గీసినందుకు ఈ బహుమతి లభించింది. బాలల దినోత్సవాన్ని పురస్క రించుకుని ప్రతి సంవత్సరం బాల బాలికలకు సృజనాత్మక రంగాల్లో పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సంవత్సరం చిత్రలేఖన పోటీల్లో పాఠశాలకు రాష్ట్రస్థాయి బహుమతి లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పగిడిపాటి నర్సింహ, మండల విద్యాధికారి గోప్య నాయక్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు రాకేష్ ను అభినందించారు. ఈ నెల 23 న జరిగే కార్యక్రమంలో రాకేష్ నగదు తో పాటు జ్ఞాపిక ను అందుకోనున్నారు.

# భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 17వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**నల్గొండ టౌన్ నవంబర్ 12, ప్రభాతవార్త:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా 17వ మహాసభలను నవంబర్ 20,21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. నల్గొండ పట్టణంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. డివైఎఫ్ఐ దేశభక్తి భావాలతో దేశ సమైక్యత సమగ్రత కోసం పాటుపడుతుందని, మా దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వమని అన్నారు. 46 ఏళ్లుగా దేశ రక్షణకై అనేక త్యాగాలు చేసింది డివైఎఫ్ఐ అని అట్లాంటి దేశభక్తి గల డివైఎఫ్ఐ సంఘం 17వ నల్గొండ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో



నవంబర్ 20, 21 తేదీలలో తిప్పర్తి మండల కేంద్రంలో దాదాపు 400 మంది ప్రతినిధులతో మహాసభలను నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను చర్చించి పోరాటాల రూపకల్పన చేయనున్నాం. ఈ మహాసభలకు యువతి యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్ జిల్లా కమిటీ సభ్యులు పోకల శశిధర్, రమేష్, నాగేశ్వరావు, అంజి, బూర్గు గోపికృష్ణ, గంజి రాజేష్, నాగయ్య, యాదగిరి, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం కార్యదర్శిగా గుజ్జుల శంకర్ రెడ్డి

**కట్టంగూర్, నవంబర్ 12, ప్రభాతవార్త,**



నల్లగొండ టీఎన్జీవో భవన్ లో బుధవారం జరిగిన నల్లగొండ రెవిన్యూ డివిజన్ స్థాయి వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం ఎన్నికల్లో కార్యదర్శి గా కట్టంగూర్ వసతి గృహ సంక్షేమ అధికారి గుజ్జుల శంకర్ రెడ్డి, అధ్యక్షులుగా సుమన్, ఉపాధ్యక్షులు గా సతీష్ రెడ్డి ఎన్నికయ్యారు, ఈ కార్య క్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ళ మురళి, మాజీ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి కార్యదర్శి శేఖర్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు రనదివే, కార్యదర్శి సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# తిప్పర్తి లోజనగణన సర్వేను పరిశీలిస్తున్న సెన్సేషన్ స్టేట్ డైరెక్టర్ భారతి హులికరి

**తిప్పర్తి నవంబర్ 12 ప్రభాతవార్త**



2027 ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను తెలంగాణ సెన్సేషన్ స్టేట్ డైరెక్టర్ భారతి హోళీకేరి బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో ఇండ్లను జియో ట్యాగింగ్ చేస్తున్న సర్వే ఆమె పరిశీలించారు మొదటగా గ్రామంలో ప్రతి ఇల్లు ట్యాగ్ పూర్తి అయిన అనంతరం ఆ ఇంటిలో కుటుంబ సభ్యుల పూర్తి !!వివరాలు తీసుకోనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్.రామకృష్ణ. ఎస్సై శంకర్. ఆర్ ఐ ద్రోణార్జున. ఎన మినేటర్లు. సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూముల సర్వే

**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఆ గ్రామానికి చెందిన చేకూరి గణేష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు గత ఏడాది నుంచి జిల్లా అధికారులకు వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో స్పందించిన అధికారులు బుధవారం గ్రామంలోని సర్వే నంబర్ 201లో ఉన్న సుమారు 102 ఎకరాల ఆలయ భూములను సర్వే చేయించారు. ప్లాన్స్ అండ్ సర్వే నల్గొండ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలోని ల్యాండ్ సర్వేయర్ల బృందం ఆలయ భూముల పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. సర్వే ఆధారంగా త్వరలోనే ఆలయ భూములకు సంబంధించిన ఆక్రమణలను గుర్తించడంతోపాటు, భూముల హద్దురాళ్ళ నాటే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రజనీకాంత్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ అధికారి సుమతి, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, గ్రామస్తులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి సుభాష్, పొట్లపల్లి నరసింహ, యాదయ్య, మాచర్ల యాదగిరి, పున్న విష్ణు, ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్, పొట్లపల్లి మురళి, మూరా అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ వైస్ ఎంపీపీ నగేష్ ను పరామర్శించిన దైద రవీందర్

**కట్టంగూర్, నవంబర్ 12, ప్రభాతవార్త,**



మండలంలోని రామచంద్రపల్లె గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు మహేశ్వరం నగేష్ అనారోగ్యానికి కుర్రై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా టీంతో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ బుధవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నగేష్ ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, రామచంద్రపల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు రాజు, చౌగోని శేఖర్, కుక్కడపు గణేష్, బోయపల్లి శివాజీ, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోని ముందంజ

రాష్ట్రంలో ఉస్మానియా గాంధీ తర్వాత ఎక్కువ ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రి గా నల్గొండ జి జి హెచ్

ప్రతి నెల **700** నుండి **800** వరకు ప్రసవాలు చేయడం జరుగుతుంది

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 12.** బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం. జరిగింది వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు ధృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగు తుంది. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని



,ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్డ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని, ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ,ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# ఫారెస్ట్ అధికారుల పైన దాడి

ఏడుగురు అధికారులకు గాయాలు

చందంపేట మండలం గువ్వలగుటలో సంఘటన



**చందంపేట ప్రభాతవార్త నవంబర్ 12** అటవీ శాఖ అధికారుల పైన రైతులు దాడికి పాల్పడ్డారు ఈ సంఘటన చందంపేట మండలంలోని గువ్వలగుట్టలో బుధవారం చోటుచేసుకుంది సాధారణ తనకి భాగంగా బీట్ ఆఫీసర్ ఎస్బిఓ సంగీత ఎస్సార్వో సుమన్ మండలం లో పర్యటిస్తుండగా గువ్వలగుట్ట వద్ద అటవీ భూములను దున్నుతున్న రైతులకు వద్దకు వెళ్లి అటవీ భూములను దున్నవద్దని చెప్పారు కాగా ఇవి తమ భూములేనని గత 50 సంవత్సరాల నుండి మేమే దున్నుకొని దీని మీద ఆధారపడి బతుకుతున్నామని రైతులు తెలుపగా పట్టాలు చూపించాల్సిందిగా అడవి అధికారులు అడిగారు దీనితో రైతులు అడవి అధికారులకు రైతులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది దీంతో అటవీ అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు



# కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 12*



ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1 సందర్భంగా వికలాంగులు వయోవృద్ధులు ట్రాంజెండర్స్ సాధికారత శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయంగా మెలగాలని వారు ఆరోగ్య జాగ్రత్తలతో ఆయురారోగ్యాలతో ఉన్నప్పుడే కుటుంబం సుభిక్షంగా ఉంటుందని ఆమె అన్నారు నవంబర్ 12 వ తేదీ నుండి 19 వరకు జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం ఈరోజు నుండి వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ మరియు నవంబర్ 13న వృద్ధ ఆశ్రమాలలో ఆటల పోటీలు మరియు వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది నవంబర్ 14 న వయోవృద్ధుల కోసం ఆరోగ్య పరీక్షలు, నవంబర్ 15 నాడు సీనియర్ సిటిజన్ హక్కుల పైన మారథాన్ వాక్కు నవంబర్ 17 న, జిల్లా మరియు డివిజన్ స్థాయిలో సీనియర్ సిటిజన్ చట్టం 2007 పైన అవగాహన కార్యక్రమాలు నవంబర్ 18 నాడు ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . నవంబర్ 19 తేదీ నవంబర్ నాడు జిల్లా స్థాయిలో వయోవృద్ధుల వారోత్సవాలని ఘనంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నందు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లాలోని వయోవృద్ధుల కోసం పనిచేసిన వారి సేవలను పురస్కరించుకొని విశిష్ట సేవలకు కాను సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి గృహ నిర్మాణ సంస్థ రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి మహిళా శిశువు వికలాంగుల వయో వృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి వయో వృద్ధుల ఆశ్రమ కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి ,పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలి

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ 12.**బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం . నిర్వహించి మాట్లాడుతూ అకాల వర్షాలు ,తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున ,అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని ,సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను,ప్యాడి క్లీనర్లు,తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలి, అవసరమైతే అదనపు టపాలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు,మిల్లులలో నైట్ షిఫ్టు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ,రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినది, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు. పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపుకు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ,రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నాయని పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని ,అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## రాష్ట్ర సమాచార కమిషనర్ కు ఘనంగా సన్మానం

*యాదాద్రి భువనగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డిని మర్యాదపూర్వకంగా జిల్లా అధికారులతో పాటు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు రాధ ,టిజి టి ఏ జిల్లా అధ్యక్షుడు పి. రవికుమార్, టిజి ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కొండం వెంకట్ రెడ్డి ,టిజిఆర్ఎస్ఏ ప్రధాన కార్యదర్శి బి. పల్లవి , టిజి ఆర్ ఎస్ ఏ జిల్లా ఉపాధ్యక్షురాలు, తహసీల్దార్ జయలక్ష్మి ్ర, జలకుమారి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలులో



ఎదురవుతున్న సవాళ్లు, జిల్లా స్థాయిలో పౌర అవగాహన పెంపు, ప్రజలకు సమయానుకూల సమాచారం అందించడంపై చర్చించారని సమాచారం. కమిషనర్ అయోధ్యరెడ్డి గారు అధికారులు, ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిధులు ప్రజలతో సమన్వయం కలిగి పారదర్శక పరిపాలనకు కృషి




## సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*అడ్డగూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:*



రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండి పంటలు సేద్యం చేయాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలోని రైతువేదికలో ఖిరైతులకు చట్టాలను చుట్టం చేయడమే లక్ష ్యంఖి అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని రైతులకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీఫ్స్ సంస్థ, న్యాయవాదులు జీవన్, అభిలాష్, మల్లేష్ ప్రవీణ్, రవి, తహసిల్దార్ శేషగిరిరావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఏవో పాండురంగ చారి, ఏఈవోలు దయాకర్ నవనీత రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమాజ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

డీసీపీ అక్షాంశ్ యాదవ్





*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త:*

భువనగిరి డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు సమాజ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శాఖ పరంగా కఠిన చర్యలు తప్పవని డిసిపి అక్షాంశ్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ తెలిసో తెలియకో పలు కేసులలో రౌడీ షీటర్లుగా ఉన్న వారంతా ఏ విధమైన క్రిమినల్ లేదా సమాజ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకూడదని సూచించారు. గత కొంతకాలంగా సత్ప్రవర్తనతో కలిగి ఉండి కుటుంబ సభ్యులతో కలిసి జీవించాలనుకునే వారి పట్ల రౌడీ షీట్లు ఎత్తివేస్తామని తెలిపారు. అలా కాదని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేయడంతో పాటు, అవసరమైతే ప్రివెంటివ్ డిటెన్షన్ (పి డి) యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న రికార్డులను ఆయన స్వయంగా పరిశీలించి, రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అనుమానిత వ్యక్తులపై కఠిన నిఘా పెట్టాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు దిశానిర్దేశం చేశారు. సుమారు 80 మంది రౌడీషీటర్లు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ రాహుల్ రెడ్డి, పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రమేష్, చంద్రబాబు నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ బోరెడ్డి
అయోధ్య రెడ్డియాదాద్రి

*భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం 2005 ను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, సహాయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై రాష్ట్ర సమాచార కమిషనర్ల ఆధ్వర్యంలో పీఐవో, అప్పిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, పి.వి శ్రీనివాస్ రావు, మోసినా పర్వీన్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆర్టిఐ కమిషనర్ అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగిన వాళ్లను దోషిగా చూడాలని లేదన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగిన సమాచారం తప్పకుండా ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగే హక్కు ఉందన్నారు. పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 41బి చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి ఏమీ లేని విధంగా చెయ్యాలనే ఉద్దేశంతో జిల్లాలో పర్యటిస్తున్నామని ,ఇప్పటికే15 జిల్లాలో పర్యటించి అప్పటికప్పుడే పరిష్కారం అయ్యే విధంగా చేస్తున్నామన్నారు .6(1) కింద దరఖాసుదారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పిఐఓ, ఏపీఐఓ లు దరఖాస్తులు స్వీకరించి నిర్ణీత సమయంలో సమాచారం అందించాలని. అధికారులు ఆర్.టి.ఐ చట్టం2005 పై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాల నేలక్ష ్యంగా ఆర్టిఏ కమిషన్ లక్ష ్యంగా పెట్టుకుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి ఆర్టిఐ కేసులో పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టడం జరుగుతుందన్నారు. .పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయ కుండావినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని, ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 41బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని, జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం రెండు వైపులా పదునైన చట్టమని అన్నారు. సమాచార హక్కు చట్టాల్లో 6 చాప్టర్లు , 31 సెక్షన్లు ఉన్నాయన్నారు. సెక్షన్ల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పి .ఐ.ఓ , ఏ.పి.ఐ.ఓ లకు క్షుణ్ణంగా వివరించారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ సమాచార హక్కు చట్టం నిజాయితీగా , పారదర్శకంగా , నిష్పక్షి కంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కమిషన్ పని చేస్తుందన్నారు. సమాచ్నార కోరిన వ్యక్తికి నిర్దేశిత వ్యవధిలో కాకుండా ముందుగానే సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటోలతో కలెక్టర్ సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, డీసీపీ అక్షాంశ్ యాదవ్, ఆర్డిఓ కృష్ణా రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, వివిధ శాఖల పిఐఓ లు, ఏ . పి.ఐ.ఓ లు, అప్పీలెట్ అధికారులు పాల్గొన్నారు.

## సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మేకల యాదన్న యాదవ్

*మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త*

ఈ నెల 17న నల్గొండ జిల్లా కేంద్రం నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వాహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, కార్యనిర్వాహకులు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు. బుధవారం స్థానిక బీసీ భవన్ లో సదరం సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలు వివరించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, దార మల్లేష్ యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, గంగుల బిక్షం యాదవ్, చే గొండి మురళి యాదవ్, లింగయ్య యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దశరథ నాయక్, డాక్టర్ రాజు సామాజికవేత్త, జవాజి సత్యనారాయణ యాదవ్, లింగంపల్లి చిరంజీవి, ఊరిబండి శీను యాదవ్, చి మట శ్రీనివాస్ యాదవ్, కొండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై బాలికలు, మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

**-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**-కిషోర బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్‌పై అవగాహన**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




కిషోర్ బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం మైలారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు మాట్లాడుతూ.. రుతుస్రావ సమస్య వల్ల బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం విద్యా వికాసంపై వైద్యురాలిగా గతంలో సేవలు అందించినట్లు తెలిపారు. 2016 నుండి బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆరోగ్యంపై బాలికలకు మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రుతు స్రావ సమస్యను ఎలా ఎదుర్కోవాలో కిషోర బాలికలు రాబోవు తరాలకు తెలియజేయాలని సూచించారు. అవగాహన చాలా ముఖ్య తెలిపారు. మెనూస్ట్రల్ సమస్య ఉందని అనుకోవద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాప్ కిన్స్ అందచేసిన ఫర్ గివ్ సంస్థ సత్యను అభినందించారు. తన నిధుల నుండి 60 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అనేక సంక్షేమ పథకాలకు నిధులు తెస్తున్న భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావును ఈ సందర్భంగా అభినందించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..విద్యాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడాకారులుగా, విద్యావేత్తలుగా ఎదిగి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ పాఠశాలకు అవసరమైన సిసి కెమెరా, క్రీడా మైదానం, ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఋతుస్రావ సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, గివ్ ఫర్ సొసైటీ సంస్థ అధ్యక్షులు సత్య, కో-ఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ప్రదర్శన

కాటారం, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం గ్రామం, మండలంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవంను బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం గ్రామం, మండలంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారులతో కలిసి రైతు పోషిరెడ్డి క్షేత్రంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు వరి రకం జూబిలి 962 గుణగణాల గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ..అధిక దిగుబడినిచ్చే వరి రకమును ముఖ్యంగా రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలుగా అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, చీడ పీడలు తట్టుకుని మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా.హరి, డా. వెంకట రాజకుమార్, డా.ఓం ప్రకాష్, డా.ప్రశాంత్, కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, ఏఈఓ రాజన్న, అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని కందిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని ఔసల్‌తండాలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తండాకు చెందిన తొణగురి హనుమంతు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు వీరన్న రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, కందిగడ్డ తండా మాజీ సర్పంచ్ క్రిష్ణ, బాపునగర్ మాజీ సర్పంచులు రాంచంద్, మెగ్యా, బాపునగర్ గ్రామ అధ్యక్షుడు బాధవత్ రాజేందర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రవీందర్, జైన్ సింగ్, వెంకన్న, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ జూడో పురుషుల జట్టుఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :

ఈనెల 13, 14ల మధ్య, భోపాల్‌లోని సెజ్ యూనివర్సిటీలో జరుగు జూడో (పురుషుల) పోటిలకు కాకతీయ యూనివర్సిటీ టీంను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఎం.సాయికిరణ్ నాయక్, ఎల్.లక్ష్మణ్, ఎం.ధీరజ్, పి.శివాజీ, ఎం.దర్శిత్‌నాయక్, బి.జయదీప్ పాల్గొంటారని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.



# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంని కలిసి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రియంబర్స్మెంట్ బకాయిల సమస్య కారణంగా డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ బంద్, వరదల కారణంగా కళాశాలల మూసివేత, డిగ్రీ విద్యార్థుల సిలబస్ ఇంకా పూర్తికాలేదు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థుల ఉత్తీర్ణతశాతం తగ్గే అవకాశం కాబట్టి యూనివర్సిటీ అధికారులు పరీక్షలను వాయిదావేసి చదువుకునే సమయాన్ని ఇవ్వాలని కోరారు. బీక్షిత్‌రెడ్డి, ఆకాష్, నందు ప్రసాద్, కిషోర్ ప్రశాంత్, తరుణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సీసీస్ సీఐ ఎం. శ్రీనివాస్, సిబ్బంది, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవిల ఆధ్వర్యంలో, ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో, రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు షేక్ అమన్ ఫైజు రజా, ఎండీ. ముఖీం ముక్తదార్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 210 గ్రాముల గంజాయి ని , రెండు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయగా, మరొక వ్యక్తి పరారీ లో ఉన్నాడు. కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ గంజాయిని ఎవరు తాగిన, అమ్మినా, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ శోభ-రవీందర్ రెడ్డి

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించాడు. వారి కుటుంబాన్ని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాలతో కన్నెపల్లి మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ- రవీందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు దశదిన కార్యక్రమానికి గాను 25 కేజీల రైస్ బ్యాగు, నిత్యవసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, ముల్కల్ల బాపురెడ్డి, మల్లారపు లక్ష్మయ్య, యూత్ నాయకులు ముల్కల్ల మనోజ్ రెడ్డి, గుండం శంకర్, జేక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగపరుచుకోవాలి

**-ఎస్సై గోవర్ధన్**

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



ఈనెల 15 శనివారం నర్సంపేట కోర్టులో జరిగే లోక్ అదాలత్ కార్య క్రమా న్ని సద్వినియోగపరుచుకోవాలని నల్లబెల్లి ఎస్ఐ వి గోవర్ధన్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న కేసులతో పాటు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ వివాదాలు ఆస్తి తగాదాలు కుటుంబపరమైన సమస్యలు వైవాహిక జీవితానికి సంబంధించిన సమస్యల కేసులను లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకోబడతాయని ఆయన సూచించారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకొని రాజీమార్గమే రాజ మార్గంగా కోర్టు సూచించిన విధంగా మండల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## పాలకీడు మండలం సస్యశ్యామలానికి కృషి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల (పాలకీడు) నవంబర్ 12 ప్రభాతవార్త



పాలకీడు మండలాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు ఆయన బుధవారం సాయంత్రంపాలకవీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో 1.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం లో 3.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి బెట్టే తండాలో 3.50 కోట్లతో బెట్టెతండ నుండి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పాలకీడు మండలం సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడతానని అన్నారు, గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకీడు మండలంలో 400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టె తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయము లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని పేర్కొన్నారు కష్ట కాలంలో పాలకీడు మండలం నాకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, టి జి ఎస్ పీ డిసియల్ఈవెంకటకిష్టయ్య,తహసీల్దార్ కమలాకర్, జెడ్ పి టి సి మాలోత్ మోతిలాల్, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండనరసింహారావు, బైరెడ్డి జితేందర్ రెడ్డి, నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా శతఘటాభిషేకములు



మేళ్ళచెర్వు నవంబర్ 12 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడీ సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో బుధవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా శతఘటాభిషేకములు మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహ రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## నేడు వాసవి దేవాలయంలో కార్తీక అన్న సమారాధన

### 15న సామూహిక సత్యనారాయణ వ్రతాలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీదేవాలయంలో నేడు అనగా గురువారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమంనిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ పేర్కొంది. కార్తీక మాస పర్వదినాన్నిపురస్కరించుకొని వాసవి అమ్మవారి సన్నిధిలో ఉదయం 12గంటల నుండి అన్నసమారాధనకార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని కోరారు. అదే విధంగా ఈనెల 15వతేదీ శనివారం రోజున అమ్మవారి ఆలయంలో సామూహిక శ్రీ రమా సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయని తెలిపారు.

## నేటి నుండి ఎరువుల సరఫరా కార్డుల పంపిణీ

నేరేడుచర్ల నవంబర్ 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల సహకార సంఘంలో ఈ నెల 13 నుండి ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకుఎరువుల సరఫరా కార్డులను పంపిణీ చేయనున్నట్లు సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహాధికారి శ్రీనివాస్ బుధవారం తెలిపారు, నేరేడుచర్ల, జానలదిన్నె, వైకుంఠపురం, ఫత్తేపురం, కమలానగర్, రాంపురం, చింతబండ,దిర్శించర్ల పరిధిలోని వ్యవసాయ భూములున్నా రైతులు ఆధార్ కార్డ్ జిరాక్స్, పోలం పట్టా పుస్తకం జిరాక్స్, రెండు పోటోల తో తీసుకునిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పొందాలని తెలిపారు,పట్టా పాస్ పుస్తకం ఉన్న యాజమానులు తప్పనిసరిగా ఉంటేనే కార్డ్ జారీ చేయబడుతుందనిఒక వ్యక్తి పేరు మీద ఒక్కటే కార్డ్ రాయబడుతుందని ఈ ఈ కార్డులు రవి పంట ప్రారంభమయ్యే వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సభ్యులు చేసుకోవాలని కోరారు

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి



హుజూర్ నగర్ క్రైమ్ , నవంబర్ 12, ప్రభాతవార్త :

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హుజూర్ నగర్ ఎస్ఐ బండి మోహన్ బాబు అన్నారు. బుధవారం కోదాడ జడ్చర్ల హైవే 167 రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బాగంగా పలు చోట్ల స్టాపర్ లను ఏర్పాటు చేశారు . మండల పరిధిలోని గోపాలపురం లోని ప్రమాదకర కూడలి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన అనంతరం స్థానికులు వాహనదారులతో ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని చెప్పారు . మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడు తూ డ్రైవింగ్ చేసి తమ విలువైన ప్రాణాలను తీసుకోవద్దన్నారు. వాహనదారులు సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు కావాలని సూచించారు . స్టాఫర్ బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు వేగం తగ్గించుకుని వెళ్లడంతో పాదచారులకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. అంతేకాకుండా వాహనదారులు అతివేగంతో ప్రయాణించకుండా వెళ్లడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ద్వి చక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, ఇతర వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ బాలరాంరెడ్డి, కానిస్టేబుళ్ళు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓరుగంటి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపా ధ్యక్షుడిగా జిల్లాలోని చిలుకూరు మండలం కొండాపు రం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపా ధ్యాయుడు ఒరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శిగా హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుడు అత్తి వెంకటేశ్వర్లు బుధ వారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్ని కైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒరు గంటి నాగేశ్వరరావు మాట్లాడు తూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.దీర్ఘకాలికంగా పెండిం గ్ లో ఉన్న డి.ఎ.లు, మెడికల్ బిల్లుల మంజూరు తో పాటు నూతన పిఆర్సి ని వెంటనే అమ లు చేయాలన్నారు. అలాగే సి.పి.యస్ విధానం రద్దు తో పాటు, రిటైర్డ్ ఉపాధ్యాయుల బ కాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరి ఎంపిక పట్ల ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, పాలూరి అంజ య్య, నాయకులు కెవి సత్యనా రాయణ, ఆర్ శ్రీనివాస్, అంజన్ రెడ్డి, కర్ని వెంకటేశ్వర్లు, చేపూరి నరసింహారావు లు హర్షం ప్రక టించారు.




## నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ కు సన్మానం



నేరేడుచర్ల నవంబర్ 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామానికి చెందిన బాలిక సుస్మిత ఇటీవల సోమప్ప దేవాలయం సమీపంలో ముసి నదిలో గల్లంతు కాగా ధైర్య సాహసాలు ప్రదర్శించి నదిలో ఎదురీదుతూ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చిన ఎస్ ఐ రవీందర్ ను పేర్వాల రంగారెడ్డి, అని రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,కోట నాగరాజ్ సిరికొండ లక్ష్మణ్, పెరుమళ్ళ శ్రీను ఎస్ కే సైదులు శాలువాతో ఘనంగా సన్మానించారు


## ఎన్నికల సమయంలోనే ఉగ్రదాడులు...

నేరేడుచర్ల నవంబర్ 12 ప్రభాతవార్త



దేశంలో ఎన్నికల సమయంలోనే ఉగ్రదాడుల పట్ల ప్రజలు ఆలోచించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనంజయ నాయుడు కోరారు ,ఆయన బుధవారం నేరడుచర్లలో మాట్లాడుతు సార్వత్రిక ఎన్నికలు జరిగిన ప్రతిసారి వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న శాసనసభ ఎన్నికలు జరిగే సందర్భంలో దేశవ్యాప్తంగా ఉగ్రవాద దాడులు జరగటం అందులో ముస్లిమ్స్ మాత్రమే పాల్గొనడం యాధృచ్ఛిక మా తాత్కాలికమా అర్థం కావడం లేదని బీహార్ ఎన్నికల కంటే ఒకరోజు ముందు ఢిల్లీలో ఉగ్రవాద పేలుళ్ళు జరగడం అనుమానానికి తావిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు, ఎన్నికల సందర్భంలోనే ఎందుకు ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయో ఆలోచన చేయాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉగ్రవాద దాడులు తగ్గిపోయాయి అని ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఏరి వేశామని ప్రకటిస్తున్నారని నిజంగా ఉగ్రవాద సమస్య పోతే 11 ఏండ్లలో 68 దాడులు ఎలా జరిగాయని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ పాల్గొన్నారు

## రహదారి వెంట చెత్త చెదారం.. . ఇబ్బందుల్లో ప్రయాణికులు



నేరేడుచర్ల నవంబర్ 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని రహదారి వెంట చెత్త చెదారం వేయడంతో ప్రయాణికులు ఇక్కట్ల గురవుతున్నారు, నేరేడుచర్లజాన్ పహాడ్ రహదారిలో ఈ ప్రాంతంలో చెత్తను డంపింగ్ చేయడంతో గాలి దుమారానికి వాహన చోదకుల కండ్లలో దుమ్ము పడి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది, అంతేకాకుండా దుర్వాసన వాహన చేతకులు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, నేరేడుచర్ల, పాలకీడు మండలాలకు ప్రధాన రహదారి కావడం రెండు మండలాల ప్రజలు ప్రతినిత్యం ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు ఈ చెత్తాచెదారంతో ఇక్కట్ల గురవుతున్నందున సంబంధిత అధికారులు ఇక్కడ వేసిన చెత్తను తొలగించి ప్రమాదాల నివారించాలని స్థానికులు కోరుతున్నారు

## సాంప్రదాయబద్ధంగా ప్రారంభమైన లోటస్ టెంపుల్ పుష్కర వార్షికోత్సవ పూజలు..



.. యాదగిరిగుట్ట, నవంబర్ 12, (ప్రభాతవార్త) :
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి చెంతనగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం పరిధిలోని లోటస్ టెంపుల్ 12వ, వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఉదయం సాంప్రదాయ బద్ధంగా ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీభట్ల శంకర శర్మ ఇతర అర్చక బృందం పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలు జరిగాయి.. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రాజుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. లోటస్ టెంపుల్ సృష్టికర్త పులిగిల్ల బాలరాజును



ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.. ఆలయ అధ్యక్షులు బెజుగం వెంకట నరసయ్య సువర్ణ దంపతులు,, ప్రధాన కార్యదర్శి ఉప్పల రమేష్, కోశాధికారి బచ్చు చందేశ్వర్, కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, తీపిరెడ్డి కృష్ణమూర్తి, రావూరి వెంకటేశ్వర్లు, భూపతి రాజకుమార్ కుటుంబ సభ్యులు, సత్రం మేనేజర్ బ్రహ్మానందం దంపతులు, లింగం పూజల్లో పాల్గొన్నారు. స్వస్తివాచనంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శ్రీ మహాగణపతి పూజ, రక్షాబంధనం, ఋత్విక్ గరణం, అంకురారోపణ, అఖండ దీప స్థాపన, ధ్వజారోహణ, సకల దేవత ఆవాహన, కలశ స్థాపన, నవ చండీ పారాయణములు, మూలమంత్ర జపములు, యాగశాల ప్రవేశము, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతా హవనం, ప్రదోష పూజ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమం సందర్భంగా తీర్థ ప్రసాద వితరణ జరిగింది. 13వ తేదీ శ్రీ సుదర్శన నరసింహ హోమం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు, పాలకవర్గ సభ్యులు తెలిపారు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.





## సమాచార హక్కు పరిధిలోనే దేవాదయ శాఖ

యాదగిరిగుట్ట, నవంబర్ 12, (ప్రభాతవార్త) :
రాష్ట్రంలోని దేవాలయాలు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే వారికి వారు కోరిన సమాచారం ఇవ్వాల్సిందే. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సమాచార హక్కు చట్టం పరిధిలోకే వస్తుందని సమాచార హక్కు చట్టం ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య స్పష్టం చేశారు. బుధవారం సహచర కమిషనర్లు..పీవీ శ్రీనివాస్ రావు, భూపాల్ లతో కలిసి ఆయన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు, ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై చేసే వినియోగం, ఖర్చు వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని ఆయన స్పష్టం చేశారు. సకల సౌభాగ్యాలు సకల సంపదలు ప్రజలకు ఇవ్వాల్సిందిగా శ్రీ స్వామివారిని వేడుకున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా సమాచార హక్కు చట్టంపై కోర్టును ఆశ్రయించిందని.. అయితే మధ్యంతర తీర్పులో టీటీడీ ఆర్టీఐ చట్టం పరిధిలోకి వస్తుందని తెలిపిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం కేసుల పరిష్కారం కోసం కమిషనర్లు అందరము భువనగిరి కలెక్టర్ కార్యాలయానికి వచ్చామన్నారు.

## అమ్మవార్లకు వడి బియ్యము సమర్పించి ప్రత్యేక పూజలు



రాజాపేట, నవంబర్ 12, ప్రభాతవా
రాజాపేట మండలం రేణికుంట రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం రాజాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి దీపారాధన చేశారు. గోపూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని విశేష పూజలు చేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆర్యవైశ్య మహిళలను సాదరంగా ఆహ్వానించారు. అమ్మవార్లకు వడిబియ్యము సమర్పించి పూజలు చేశారు. అర్చక స్వాములు గోత్రనామార్చన పూజలు జరిపి వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్న ప్రసాద సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులకు మహిళలు కృతజ్ఞతలు చెప్పారు.



## కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు



రాజాపేట, నవంబర్ 12, (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజాపేట మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా రాపోలు మధుసూదన్,మహిళా ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మి , ఉపాధ్యక్షులుగా దార్ల





రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జూల మహేందర్, కోశాధికారిగా ఎండి అఖిల్ , కార్యదర్శులుగా నరేష్, వెంకటేష్ , రజిత, మహిళా కమిటీ కన్వీనర్ గా కిలాడి ధనలక్ష్మి ,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా రాజరాజేశ్వరి,వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కన్వీనర్ గా కీర్తి సరిత, రాజపేట కాంప్లెక్స్ కన్వీనర్ గా లెనిన్ ,రఘునాథపురం కాంప్లెక్స్ కన్వీనర్ గా వెంకటేశ్వర్లుఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్, ఎన్నికల పరిశీలకునిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి కమిటీ నివేదిక తెప్పించుకొని 52శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెనుభూతంగా మారినటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, హెల్త్ కార్డు విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి లెనిన్ , నరేష్ గారు,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## లోటస్ టెంపుల్ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేసిన అంజయ్య స్వామి

ఆలేరు , నవంబర్ 12, (ప్రభాతవార్త)
యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం ఆధీనంలోని లోటస్ టెంపుల్ 12వ వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయ వ్యవస్థాపక, వాసవి ఉపాసకులు, భక్తి రత్న అవార్డు గ్రహీత వంగపల్లి అంజయ్య స్వామి బుధవారం అందజేశారు. పలువురు ప్రముఖులకు నేరుగా అందజేసి వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ



నెల 12 నుండి 14వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల కుమార్, ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పసుపునూరు వీరేశం తదితరులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## అందె శ్రీ మృతి ప్రజా కళా రంగానికి తీరని లోటు.



.ఆలేరు, నవంబర్ 12, (ప్రభాతవార్త)
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను మేల్కొల్పిన ప్రముఖ రచయిత, కవి, కళాకారుడు, గాయకుడు డాక్టర్ అందె శ్రీ అకాల మరణం ప్రజా కళా రంగానికి పెద్ద లోటు అని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణం లో అందె శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సాధారణ కుటుంబంలో పుట్టిన డాక్టర్ అందె శ్రీ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన రచనలు, గానం ద్వారా అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. ఆయన కేవలం కళాకారుడు మాత్రమే కాదు సమాజ మార్పుకు తపించిన చైతన్యదూత అని చెప్పారు. కేవలం ప్రభుత్వాలు కీర్తించడం, గీతాలు పాడించడం వరకే కాకుండా, అణగారిన వర్గాల బతుకుల్లో నిజమైన మార్పు తీసుకురావడమే అందె శ్రీకి నిజమైన నివాళి అవుతుందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తుంగ కుమార్, చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, మొరిగాడి చంద్రశేఖర్, ఇక్కిరి సహదేవ్, నాయకులు కల్లెపు అడివయ్య, ఇక్కిరి శ్రీనివాస్, జూకంటి పౌల్, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లల మర్రి శంకరయ్య, దార జోగయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కిష్టయ్య, దార యాదగిరి, పాకాల నరేష్, గుజ్జ పాండు, జూకంటి అనిల్, జూకంటి బాబు, తులసయ్య, బుడిగె లక్ష్మయ్య, బుగ్గ నవీన్, సురేష్, నమిలే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు

తుర్కపల్లి ,నవంబర్ 12 ప్రభాతవార్త
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం అగ్రిలాస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ అగ్రి లాస్ ల్యాబ్ వారు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఉచితంగా 100 మందికి ఉచిత థైరాయిడ్ టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. రిపోర్టు 72 లోపు రిజిస్టర్ చేయబడిన ఫోన్ నెంబర్ కు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి, కల్పనా, శిరీష రమలీల, స్వీటీ రెడ్డి ,సబిత, నవనీత ,అగ్రిలాస్ ల్యాబ్ టెక్నీషియన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బీ సీజన్ కు యూరియా కొరత లేదు

*తుంగతుర్తి . నవంబర్ 12. (ప్రభాత వార్త)*

రబీ సీజన్ కు యూరియా కొరత లేదని ఇప్పటికే 100 నుండి 120 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని యూరియా కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి మాట్లాడుతూ ఎరువుల విక్రయాలలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చైల్డ్ తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్సు ను పరిశీలించారు. ఎరువుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఎరువులను పీఓఎస్ మిషన్ ద్వారానే విక్రయించాలని, రైతుల వివరాలు



పూర్తిగా నమోదు చేయాలన్నారు.రైతులు ఆధార్ కార్డు తీసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని దుకాణ యజమానులకు స్పష్టం చేశారు.ఫెర్టిలైజర్ నిర్వాహకులు అక్రమాలు చేసిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని 100 పూర్తి చేయాత

*తుంగతుర్తి . నవంబర్ 12. (ప్రభాతవార్త)నియోజకవర్గంలో*

పశు వైద్యాధికారులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని 100!! పూర్తి చేయాలని జిల్లా పశు వైద్య అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని పశు వైద్య ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన వైద్య అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకూ నియోజకవర్గం వారిగా సూర్యాపేట జిల్లా కింద 34300 కు గాను 24250 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో మొత్తం 14 బృందాలు ఈ టీకాలను వేయడం జరుగుతుందని,మిగతా పశువులకు ఈ నెల 14వరకు పూర్తి చేయాలని సూచించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రతీ పశువైద్యశాల తమకు కేటాయించిన లక్ష్యాలను 100శాతం పూర్తి చేయాలని , రైతులకు అందుబాటులో ఉండాలని




సూచించారు.ఈ సమావేశంలో సహాయ సంచాలకుడు డాక్టర్ తీ వెంకన్నగారు, డాక్టర్ తీ రవిప్రసాద్ నియోజక వర్గం డాక్టర్లు డా నరేష్, డా రవి, డా రవికుమార్, డా అర్జున్ , డా నవీన్,మరియు సిబ్బంది నాగరాజు మురలీ, స్వప్న, రాజశేఖర్, పద్మ, రవి, బుచ్చిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ ని విజయవంతం చేయాలి




*(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్య శాఖ ద్వారా ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా పంచాయతీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్య శాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.80100 మి.మి. ల పొడవు ఉన్న పెద్ద చేప పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు,186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు,3540 మి.మి. ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లలను 431 సీజనల్ కుంటల కు మొత్తం 4.40 కోట్ల రూపాయలతో కట్ల(బొచ్చ), రోహు(మోష్), మృగాల (గడ్డిచెప ) జాతులకు చెందిన 3.3816 కోట్ల చెప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని, నీరు కాలుష్యం కాకుండా చూడాలని ఎక్కడ అయితే చేప పిల్లలు పంపిణీ చేస్తారో ఒకరోజు ముందుగానే ఆయా చెరువు సొసైటీ కమిటీకి సమాచారం ఇవ్వాలని తర్వాత రోజు ఉదయమే చేప పిల్లలను పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు..కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్య కారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలని, మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పదవ తరగతి నామ పట్టికల పరిశీలన

*.నూతనకల్.. నవంబర్ 12 (ప్రభాతవార్త.*



.2025 26 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నామక పట్టికలను బుధవారం ఎమ్మార్సీ కార్యాలయంలో పరిశీలన బృందం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థుల వివరాలను పరిశీలించారు.వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ప్రవేశ పుస్తకములోని పేర్లు, ఆధార్ ఆధారంగా యుడైస్ లో నమోదు చేసిన వివరాలతో పాటు అంతర్జాలములో నమోదు చేసిన వివరాలను పరిశీలించి సవరణలు చేసినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు. పరిశీలన బృందం సభ్యులు గోపగాని సోమన్న,గుండ గాని శ్రీనివాస్,యోగానంద్,బిక్షపతి, జానకి రాములు,వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.


## దాతల సహకారం అభినందనీయం

*..నూతనకల్.. నవంబర్ 12 (ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలలో దాత పట్టేటి వెంకటయ్య కుమారుడు పట్టేటి రవి కిరణ్ (సబ్ ఇన్స్పెక్టర్) సహకారంతో బుధవారం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు పెదనెమిల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమని, దాతలు ముందుకు వచ్చి అన్ని విధాలుగా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాఠశాల అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత పట్టేటి వెంకటయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, పంచాయితీ సెక్రెటరీ రమేష్, పాఠశాల సిబ్బంది నాగేశ్వరరావు, శ్రీనివాస్,రేణుక, సి ఆర్ పిరవీందర్,ముత్తయ్య,లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## భూ సమస్యలు పరిష్కారానికి సదస్సులు

*తిరుమలగిరి నవంబర్ 12 (ప్రభాతవార్త*

ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశపెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు సంక్షేమ కమిషనర్ సభ్యులు ఎం సునీల్ తెలిపారు సాగు న్యాయ యాత్రలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని పలు అంశాల గురించి ఆయన రైతులకు వివరించారు నుండి తొలగించిన భూములు కోర్టు పరిధిలో ఉన్న పరిష్కారం కాకుండా ఉన్న భూములపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు ఈ సమావేశంలో మండల తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కోర్టుకు కు హాజరు కానీ వ్యక్తి ని జైలు కు తరలించారు

*తిరుమలగిరి నవంబర్ 12 (ప్రభాతవార్త*

మరిపెల్లి సత్యనారాయణ ముత్తిరెడ్డిగూడెం, మోట కొండూరు మండలం, భువనగిరి యాదాద్రి జిల్లా అతను కొంతకాలంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేసులలో తుంగతుర్తి కోర్టుకు హాజరు కానందుకు తుంగతుర్తి మెజిస్ట్రేట్ గౌస్ పాషా నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేయనైనది, బుధవారం నాడు తిరుమలగిరి పోలీస్ సిబ్బంది అతనిని పట్టుకొని తుంగతుర్తి కోర్టు ముందు హాజరుపరచగా తుంగతుర్తి జడ్జి ఆదేశాల మేరకు ఆ వ్యక్తినిసబ్ జైలు సూర్యాపేట కు పంపనైనది అని తిరుమలగిరి ఎస్ ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలియజేసినారు.

## పాలకుర్తి టు హైదరాబాద్ బస్సు పూన ప్రారంభం

*తిరుమలగిరి నవంబర్ 11 (ప్రభాతవార్త*

పాలకుర్తి నుండి హైదరాబాదుకు గతంలో నడిచిన ఈ బస్సును పున ప్రారంభించినట్టు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తెలిపారు ఇట్టి అవకాశాన్ని తిరుమలగిరి మీది కూడా వెళుతున్నాముని తిరుమలగిరి గ్రామ ప్రజలకు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు యాదగిరిగుట్ట డిపో నుండి పాలకుర్తి కి రెండు బస్సు లు బుధవారం నుండి నుండి నడపబడుచున్నది. కావున పాత గ్రామ ప్రజలు మరియు అందరు కూడా ఇట్టి బస్సు లను ప్రయాణించి ఇట్టి అవకాశమును సద్వియోపరచుకొని ఆయన సూచించారు. డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగమ్మోతె నవంబర్ 12 ప్రభాత వార్త..డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) మోతె మండల కమిటీ నీ బుధవారం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పీఆర్సి వెంటనే ప్రకటించాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు నాగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వేణు,ఉపాధ్యక్షులు ఆనంద భాస్కర్ , జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగయ్య,

*మోతె నవంబర్ 12 (ప్రభాత వార్త.*



.డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) మోతె మండల కమిటీ నీ బుధవారం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో నిర్వహించిన కార్యక్ర 'మంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ 'ౖక్షుడిగా నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా అనంతుల వెం కన్న, లను ఎన్నుకున్నారు. ఈకా ర్యక్రమానికి జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పీఆర్సి వెంటనే ప్రకటించాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు నాగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వేణు,ఉపాధ్యక్షులు ఆనంద భాస్కర్ , జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

సీడీపీఓ మమత

మిర్యాలగూడ, నవంబర్ 12 (ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి బుధవారం ఎగ్ బిర్యానీ చేయాలన్నదేశాల మేరకుమిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఇస్లాంపురం సెక్టర్ పరిధిలో గల విద్యానగర్.1 అంగన్వాడి కేంద్రాన్ని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్. మమత సందర్శించి అంగన్వాడి కేంద్రంలోని ఎగ్ బిర్యానీ భోజనాన్ని పిల్లలకు తానే స్వయంగా వడ్డించి ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతి బుధవారం గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలకు ఎగ్ బిర్యానీ భోజనాన్ని పెట్టాలన్నారు. దీంతో బెనిఫిషర్ సంఖ్య పెంచుకోవచ్చని, అలాగే బెనిఫిషర్స్ కూడా ఎంతో ఆనందిస్తారన్నారు.అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె. నాగమణి,బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత,అంగన్వాడీ టీచర్ సిహెచ్.నర్మద,అంగన్వాడి సహాయకురాలు డి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఎండి తో సమావేశమైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నవంబర్ 12, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బుధవారం హైదరాబాదులో టీజీఎస్ ఆర్టిసి బస్సు భవన్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ మరియు హెడ్ ఆఫీస్ సిబ్బంది తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ నాయకులు మరియు ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్టీసీలోని పలు సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి , ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మేనేజ్మెంట్తో జరిగిన చర్చల్లో కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని , మరి కొన్ని సమస్యల పరిష్కారానికి కొంత సమయం కావాలని ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు బట్టు రాజయ్య నాయక్( ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్), వల్లూరి బాబు (ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్) గడ్డం తిరుపతి (కరీంనగర్ జోనల్ కన్వీనర్), బట్టు స్వామి (రాష్ట్ర నాయకులు) కృష్ణ (ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు), తో పాటు ఎస్సీ, ఎస్టీ నాయకులు ఆర్కే స్వామి, బి. బి. సింగ్, నరేందర్, లక్ష్మి ృ. కే. గంగయ్య, జంగయ్య, దాసరి లక్ష్మయ్య, వెంకట్, తాళ్ల కొమురయ్య, రవికిరణ్ , నరసింహ రావు, రామకృష్ణ, సుగుణాకర్, పందరి, నిరంజన్, ఆనంద్ , శంకర్ , మధు , రాజారపు ప్రసాద్ తదితరులు మరియు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గూడూరు, నవంబర్ 12, (ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 13న ప్రారంభించనున్నారు. వానాకాలం సీజన్లో మండలంలో రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే తన మండల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం మండలంలోని మచ్చర్లలో జీసీసీ భవనం, సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఆ తర్వాత జీసీసీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, అనంతరం బొద్దుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కూడా కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

## కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో వనభోజన ఆహ్వానం

మోతె, నవంబర్ 12(ప్రభాతవార్త



కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం కోదాడ లోమాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో కార్తీక మాస వనభోజన కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు బుధవారం మోతె మండలంలోని అన్నారుగూడెం గ్రామం లోని కమ్మ సోదరులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, పోటు కోటేశ్వరరావు, రావెళ్ల సత్యనారాయణ, గుడిపూడి వెంకటరమణ, పోటు వెంకటేశ్వరరావు, లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బిసి గురుకుల జిల్లా స్థాయి క్రీడలు

మిర్యాలగూడ, నవంబర్ 12. (ప్రభాతవార్త:.



స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ దామరచర్ల బిసి గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న బీసీ గురుకుల బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. క్రీడలలో భాగంగా బుధవారం అండర్ 14 !!19 విభాగాలలో వివిధ క్రీడాంశాలలో పాల్గొన్న బాలికలు తమ సత్తా చాటారు. మొదటి రోజు క్రీడల్లో గెలుపొంది రెండవ రోజు తుది పోరుకు చేరుకున్న పలు విభాగాల్లో జట్లు విజయం సాధించాయి. ఖోఖో క్రీడల్లో న్యూ నల్గొండ జట్టు అండర్ 14 లో ప్రథమ, మునుగోడు జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయని పాఠశాల ప్రిన్సిపల్ కే. ఉమాదేవి తెలిపారు. లాంగ్ జంప్ అండర్ 14 లో మునుగోడు కు చెందిన వైష్ణవి, చందన ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. అండర్ 19 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెములో దామరచర్ల పాఠశాలకు చెందిన సిహెచ్ గాయత్రి ( ఎంపీసీ మొదటి సంవత్సరం), 400 మీటర్ల పరుగు పందెంలో గుడుగుంట్ల పాలెం కు చెందిన దీప్తి ( ఇంటర్ ప్రథమ సంవత్సరం), దామరచర్ల చెందిన సిహెచ్ గాయత్రి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. షాట్ పుట్ అండర్ 19 విభాగంలో దేవరకొండ కు చెందిన శివాని, చదరంగంలో అండర్ 14 విభాగంలో రిషిత (దేవరకొండ) ప్రథమ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ృ ఉపాధ్యాయులు రజిత,సునిత పీ డీలు భాస్కర్ రావు, శ్రీనివాసరావు, పి ఈ టి ప్రియదర్శిని తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మౌలికకల్పించాలి

ధర్మసాగర్ నవంబర్ 12( (ప్రభాతవార్త):

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాధికారి రాంధన్‌గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి సభ్యుడు మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతతోపాటు ఖాళీగా ఉన్న సబ్జెక్టులకుగానూ ఉపాధ్యాయులను ఇప్పటివరకు నియమించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల శుభ్రత కోసం శాశ్వత అటెండర్ స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రహరీ గోడలు మరుగుదొడ్లు గ్రంథాలయాలు నీటి సౌకర్యం లేని పాఠశాలల్లో తక్షణం మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ప్రభుత్వ జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ వార్త



## భీంరెడ్డి పేరు తెలంగాణ గర్వం ప్రాజెక్టుకు ఆయన పేరే సరి

జాజిరెడ్డిగూడెం నవంబర్ 12 (ప్రభాత వార్త )



తెలంగాణ తొలి దశ పోరాట యోధుడు, రజాకార్లను ఎదురొడ్డి ఎందరో ఉద్యమకారులను తీర్చిదిద్దిన తెలంగాణ జాతి ముద్దుబిడ్డ భీంరెడ్డి నరసింహారెడ్డి గారి సేవలను గుర్తించాలని సిపిఐ(యు) నాయకులు డిమాండ్ చేశారు.శ్రీరామ్ సాగర్ రెండో దశ ప్రాజెక్టుకు భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని లేదా సూర్యాపేట జిల్లా కేంద్రానికి "బీ.ఎన్." అని నామకరణం చేయాలని సిపిఐ(యు) కోరింది. భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టని యెడల సిపిఐ(యు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో కరపత్రాన్ని విడుదల చేసి, నవంబర్ 19న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ సమీపంలో జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, షేక్ నజీర్, ఈదురు వీరపాపయ్య, సంకటి మహేష్, నోముల శంకర్, బత్తుల వెంకటేశ్వర్లు, బాసాని ఉదయ్, సల్ల సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుకు విద్యార్థి నాయకుడి పుట్టినరోజు శుభాకాంక్షలు

జాజిరెడ్డిగూడెం నవంబర్ 12 (ప్రభాత వార్త)



కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ జన్మదిన సందర్భంగా అర్వపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు పులిచర్ల ప్రభు యాదవ్ హైదరాబాద్‌లోని రేఖ నివాసంలో కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా రేఖకు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయుష్షు, ఆరోగ్యం, విజయాలు కలగాలని ప్రభు యాదవ్ ఆకాంక్షి ంచాడు. రేఖ మహిళల సాధికారత, సామాజిక సేవ రంగాల్లో చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.

## మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం

మోతె, నవంబర్ 12 (ప్రభాత వార్త



..రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి బుధవారం మోతె మండల పరిధిలోని సింగరేణి పల్లి టోల్ ప్లాజా వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం పర్యటనలో భాగంగా మంత్రి హెలికాప్టర్లో టోల్ ప్లాజా వద్ద దిగారు. స్థానిక నాయకులు, అధికారులతో మాట్లాడారు. అనంతరం పర్యటన కార్యక్రమాలకు బయలుదేరారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డితో ఫోటోలు దిగేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హెల్త్, ఫైర్, ఎక్సైజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

(ప్రభాతవార్త,నడిగూడెం,(సూర్యాపేట)

అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం 2025 వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి.సి చాంబర్లో బుధవారం మహిళా,శిశు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించి సీనియర్ సిటిజన్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు .నవంబర్ 12 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు(నవంబర్ 12) పోస్టర్లను ఆవిష్కరించడం, 2 వ రోజు(నవంబర్ 13) జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం మరియు చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం,3వ రోజు( నవంబర్ 14) వృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు వినోద కార్యక్రమాలు,4వ రోజు (నవంబర్ 15) వాకథాన్ సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహించాలని, 5వ రోజు(నవంబర్ 17) జిల్లా స్థాయిలో వయో వృద్ధుల చట్టం2007 పై అవగాహన ఏర్పాటు చేయాలని, 6వ రోజు (నవంబర్ 18) గ్రామస్థాయిలో సర్పంచ్ మరియు ఇతర ప్రతినిధుల తో అవగాహన కార్యక్రమాలు మరియు ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని, 7వ రోజు( నవంబర్ 19) జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు . సీనియర్ సిటిజన్స్ ను కుటుంబ సభ్యులు ఇంట్లోనే మంచిగా చూసుకోవాలని,వృద్ధాశ్రమాలకు పంపించకూడదని, ప్రజావాణిలో సీనియర్ సిటిజన్స్ కు సంబంధించినవే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.1 నవంబర్ 2025 నుండి 31 జనవరి 2026 వరకు బాల్య వివాహల నిర్మూలనకై 100 రోజుల ప్రచారోద్యమంగోడ పత్రికను ఆవిష్కరించారు. బాల్య వివాహాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కు తెలియజేయాలని విషయాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ !! అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , సభ్యులు, జి. విద్య సాగర్ , హమీద్ ఖాన్ ,బోళ్ళ రాంబాబు, గజ్జల కృష్ణా రెడ్డి, ,,కిరణ్మయి ,జావీద్ ఖాన్ , వినోద్ కుమార్ ,సిబ్బంది పాల్గొనారు.

## .3డిటిఎఫ్ మండల అధ్యక్షుడిగా నాగయ్య,





మోతె నవంబర్ 12 ప్రభాతవార్త.

.డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) మోతె మండల కమిటీ నీ బుధవారం రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నాగయ్య, ప్రధాన కార్యదర్శిగా వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకన్న, లను ఎన్నుకున్నారు. ఈకా ర్యక్రమానికి జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పీఆర్సి వెంటనే ప్రకటించాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం కృషి చేస్తామని అధ్యక్షుడు నాగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వేణు,ఉపాధ్యక్షులు ఆనంద భాస్కర్ , జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

సూర్యాపేట టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త:

జిల్లా గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 14 నుండి 20 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. 14న భారతదేశపు మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి, 15న పుస్తకాల ప్రదర్శన, రీడింగ్ అవర్, 16న గ్రంథాలయ అవగాహన కార్యక్రమం, 17న ధ్యానం, వ్యక్తిత్వ వికాస, సైబర్ నేరాల నివారణ కార్యక్రమం, 18న చిత్రలేఖన పోటీలు, నా గ్రంథాలయం నాకు ప్రోత్సాహం, 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ



జయంతి ఉత్సవాలు, ముగ్గుల పోటీలు, ఆటలు, 20న అక్షరాస్యత దినోత్సవం, వారోత్సవాలముగింపు సందర్భంగా విజేతలకు బహుమతి ప్రధానం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.ఉత్సవాలకు విద్యార్థులు,పట్టణ పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి. బాలమ్మ, వడ్డె. శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్ పి రెండవ దశ కాలువకు దామోదర్ రెడ్డి పేరు పెట్టడం హర్షనీయం


నూతనకల్.. నవంబర్ 12 ప్రభాతవార్త..



శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాకతీయ ప్రధాన కాలువకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి స్టేజి టు కెనాల్ గా నామకరణం చేయడం సంతోషద ాయకమైన విషయమని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాలకు తాగు సాగు నీరు అందించిన ఘనత దివంగత నేత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని దామోదర్ రెడ్డి జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప నాయకుడని ఎస్సార్ ఎస్పీ స్టేజ్ 2 నామకరణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . మంత్రులకు ప్రజా ప్రతినిధులకు దామోదర్ రెడ్డి అభిమానుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా అనఘాష్టమి వ్రతం

సూర్యాపేట టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం పాత బస్టాండ్ సమీపంలోని సాయిబాబా దేవాలయంలో బుధవారం అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ కార్తీక బహుళ అష్టమి విష్ణుమూర్తికి చాలా విశేషమైనదని ఈమాసం లో అనఘాదేవి సమేత అనఘాస్వామి వారి అనఘాష్టమి వ్రతం చాలా శుభప్రదమన్నారు.పాపాలను ప్రాలద్రోలి శుభాలను అదించే వ్రతమే అనఘాష్టమి వ్రతమన్నారు.ఈ వ్రతం ఆచరిస్తే సకల కార్యాలు సిద్ధిస్తాయని, గురుబలం విశేషంగా ఉంటుందన్నారు. విద్య లేని వారికి ఉన్నతవిద్య కలుగుతుందని, వివాహంలో గురు బలం తక్కువ ఉన్నవారికి వివాహయోగ్యత కలుగుతుందన్నారు. ఆడవాళ్ళందరు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహికంగా అనఘాష్టమి వ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కర్నాటి రవికుమార్ దంపతులు, పోతుగంటి మల్లికార్జున, మన్నం సదాశివ రెడ్డి,ఆలయ అర్చకులు వలివేటి గంగాధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సహానుభూతితో ముందుకొచ్చిన స్నేహితులు

జాజిరెడ్డిగూడెంనవంబర్ 12 (ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలం చాకలి గూడెం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల అర్వపల్లి భార్య రాణి ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి సహాయం అందించేందుకు స్నేహితులు, గ్రామస్థులు ముందుకొచ్చారు. బాధిత కుటుంబానికి రూ.8,000 (ఎనిమిది వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వాక సుధాకర్, ఘంట రవి, వాకా సైదులు, మేడిపల్లి చంటి, లింగంపల్లి రవీందర్, లక్ష్మణ్, మురళి, పరమేష్, గోవర్ధన్, వేణు, కొండల్ రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.స్నేహితులు మాట్లాడుతూ ఇది చిన్న సహాయం మాత్రమే, కానీ బాధలో ఉన్న కుటుంబానికి మనసుతో ఇచ్చిన మద్దతు చాలా విలువైనది" అని తెలిపారు

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రజలు సహకరించాలి



సూర్యాపేట టౌన్, నవంబర్ 12, ప్రభాతవార్త:

పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 28వ వార్డు జె.జె.నగర్ ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు ఉంటాయని ఇందుకుగాను ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనుమతి లేకుండా ఎవరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరిస్తూ, డీవియేషన్ లేకుండా నిర్మాణాలు జరపాలని సూచించారు. రోడ్లపై ర్యాంపులు నిర్మించడం చట్టవిరుద్ధమని, ఈ విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వార్డ్ ఆఫీసర్ నస్రత్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ పోతుగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయేతర ఉత్పత్తులకు ప్రోత్సాహం

నూతనకల్.. నవంబర్ 12 ప్రభాతవార్త..



మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యవసాయేతర ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నట్లు సెర్ప్ డైరెక్టర్ నాన్ ఫామ్ జాన్సన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంటర్ ప్రైసెస్ కు సంబంధించిన మిల్క్ ప్రొడక్ట్స్,యూనిట్,టీ పొడి,కిరాణా షాపులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రోత్సాహకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ అప్పారావు, అదనపు డి ఆర్ డి ఓ సురేష్, డి పి యం లు లక్ష్మీ ్మ నారాయణ, అరుణ్ కుమార్, ఏ పి యం వెంకట్ రెడ్డి, నగేష్ ,సీసీ సునీత,వి ఓ ఏ లు భాగ్యలక్ష్మీ ్మ,సత్తయ్య, అనిల్,పరుశురాం,మండల సమాఖ్య సిబ్బంది గీత, భాగ్యలక్ష్మి ్మ ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో రైతులు మోసపో వద్దు

నాగారం నవంబర్ 12 ప్రభాతవార్త.

రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని మండల తాసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు ధాన్యం కొలుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ్ సింగ్ ఏవో కృష్ణ కాంత్ ఏపీఎం శోభారాణి పంచాయతీ సెక్రటరీ షేక్ నజీర్ సీసీ సత్యం వీబీకే కే స్నేహలత మాజీ ఎంపీటీసీ మంజుల కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కమటం శ్రీనివాస్ మామిడి నాగయ్య సెంటర్ నిర్వాహకులు ఎరసాని కవిత మామిడి ధనమ్మ పత్తేపురం పద్మ హమాలీ మామిడి సురేష్ ఇరుగు శంకర్ కుంభం శ్రీనివాస్ పొదిల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దోపిడి

**డి్రటక్ షీట్లల్లో ఒకలాగా, దిగుమతిలో మరోలాగా**
**ధాన్యం బస్తాలనే దాచేస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు**
**మిల్లర్ల లెక్కింపుతో వెలుగులోకి నిర్వాకం**
**చివరకు నష్టపోతుంది అన్నదాతలు, మిల్లర్లే**
**దిద్దుబాటు చర్యల్లో నిమగ్నమైన అధికారులు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరు దొరికితే దొంగ అన్న చందనంగా మారింది .రైతులు ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ధాన్యం బస్తాలను తూకాల అనంతరం దాచేస్తూ దగాకు పాల్పడుతున్నారు .దాన్యంలోడుతో వెళ్లిన లారీ లేదా ఇతర వాహనాలను తూకం వేయగా అసలు నిర్వాకం వెలుగులోకి వచ్చింది .వాహనంలో లోడిచేసిన బస్తాలకు అనుగుణంగా రావాల్సి న తూకం రాకపోవడంతో అనుమానించిన ఓ మిల్లు యజమాని బస్తాలను ఒక్కొక్కటిగా లెక్కించగా ఈ మోసం బయటపడింది. దాచేస్తే తాగని సత్యం లాగా నిర్వాహకుల బండారం బయటపడింది. దీంతో మొత్తంగా రైతులను ,మిల్లర్ల ను మోసం చేసే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వ్యవహారంపై అధికారులు సీరియస్ అయినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలోకొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బహిర్గతం అయింది.ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగ్నే గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాల లెక్కల్లో మోసం మరోసారిబహిర్గతమైంది. ట్రక్‌లో లోడ్ చేసిన బస్తాల సంఖ్య షీట్లలో ఒకలా, లెక్కింపులో మరోలా తేలింది. వాహన తూకం గణాంకాలు సరిపోలకపోవడంతో అనుమానం వచ్చిన పోచంపల్లి మండలంలోని ఎస్ ఎల్ వి బార్ బాయిల్డ్ మిల్లు యజమాని ఒక్కో బస్తాను స్వయంగా లెక్కించగా ట్రక్ షీట్లో చూపించినదానికంటే దాదాపు 5 బస్తాలు తక్కువగా ఉన్నట్లు తేలింది. వాస్తవంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ట్రక్ షీట్లో 870 బస్తాలను నమోదు చేస్తే వాస్తవంగా లారీలో మాత్రం 865 ఉండడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చేసిన తప్పులు మరోసారి బయటపడినట్లు అయింది .సదర్ ట్రక్ షీట్లో నమోదు చేసిన తప్పుడు వివరాలను మార్చి సరి చేసినట్లు సమాచారం.మిల్లర్ల సాక్ష్యాలతో ము ందుకు...ఈ మోసం గురించి మొదట మిల్లర్ సాక్ష్యాలను సేకరించారు.. ట్రక్ తూకం, బస్తాల లెక్కల మధ్య తేడాలను చూపించడంతో అనుమానం వచ్చిన మిల్లర్ లారీలో ఉన్న ధాన్యాన్ని బస్తాల వారిగా కొనుగోలు కేంద్రాల నిర్వాకుల ముందే లెక్కించడంతో అసలు సమస్య వెలుగులోకి వచ్చింది. దిద్దుబాటు చర్యల్లో అధికారులు... మిల్లులకు ధాన్యాన్ని పంపే సందర్భంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అవకతవకలో పాల్పడుతున్నారన్న ఆరోపణల విషయంపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి స్పందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు పండించిన ప్రతి చివరి గింజ కొనే వరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ముందుకు పోతున్నామని, ఎక్కడ ఎటువంటి అక్రమాలు చోటు చేసుకున్న బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు . ధాన్యం తుకాలతో పాటు తూకం వేసిన బస్తాలను కేంద్రాల నుంచి మిల్లులకు పంపే సందర్భంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డ బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. రైతు ధాన్యంపై ఎవరికీ దోపిడి హక్కు లేదు. ఎక్కడైనా అక్రమ తూకం, బస్తాల దాచివేత, తప్పుడు లెక్కలు ఉంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న బస్తాల లెక్కల మోసం , ఒక చిన్న తప్పిదం కాదు, అది రైతుల విశ్వాసానికి దెబ్బ.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



*మోతె, నవంబర్ 12 ప్రభాత వార్త.*

.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలము లోని నరసింహాపురం గ్రామంలో ఎన్డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్ రెడ్డి, భూక్యా వీర నాయక్, సెంటర్ ఇన్‌ఛార్జ్ మూడ్ నాగేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సహ చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధం

**రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*



సమాచార హకు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ లు బో రెడ్డి అయోధ్య రెడ్డి పివీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్ ,పర్వీన్ లు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడారు. సమాచార హకు చట్టం (ఆర్టీఐ)లో వివిధ దశల్లోపెండింగ్లో ఉన్న 17వేల805 కేసుల్లో నూతనంగా సమాచార హక్కు చట్ట కమిషనర్ ల నియామకం జరిగిన తర్వాత సుమారుగా 4854 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో కమిషన్ పరిధిలో 15,982 దరఖాస్తులు వివిధ దశలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణతో జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించడంతోపాటు జడ్జిమెంట్లుసమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు . ఇప్పటికే 15 జిల్లాల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపడం జరిగిందన్నారు. భూపాలపల్లి, జనగామ, జోగులాంబ, కామారెడ్డి ,వనపర్తి ,మెదక్, మహబూబాద్ ,ములుగు ,రాజన్న ,సిద్దిపేట ,యాదాద్రి భువనగిరి తదితర జిల్లాల్లో సహ చట్టంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పూర్తిస్థాయిలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో 13 శాఖల్లో పెండింగ్లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించమని సహ చట్టం కమిషనర్ పేర్కొన్నారు . ప్రభుప్వాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసంఆర్టీఐ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రజలు కోరిసమాచారాన్ని సంబంధిత అధికారులు 30 రోజుల్లోపుఅందించాలని సూచించారు.అలా ఇవ్వని అంశాలపై ప్రజలు, పౌర సమాచార అధికారులతో16 జిల్లాల్లో కమిషన్ కోర్టు నిర్వహించామని, పలు కేసులను విచారించి దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందిం చాలని ఆదేశించామని అన్నారు. పౌర సమాచార అధికారులుసకాలంలో సమాచారం ఇవ్వకుంటే చట్టం ప్రకారం అప్పీలేట్అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యంపెంచేందుకు సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు.అంతకుముందు కలెక్టర్,అదనపు కలెక్టర్లు,డీసీపీ, డీఆర్వో, ఆర్డీవో,తహసీల్దార్లు, ఇతర అధికారులు ఆర్టీఐ కమిషనర్ల కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

# ప్రత్యేక గ్రీవెన్స్ డే రద్దు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుర ువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హన ుమంతరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలు, ఉద్యోగులు అర్థం చేసుకొని తమ సమస ్యలపై దరఖాస్తులు ఇచ్చేందుకు రావద్దని కోరారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయి పటేల్ పాత్ర మరువలేనిది

**ఎన్జీ కళాశాల మైదానంలో సర్దార్ 50 యూనిట్ మార్చ్**

*నల్గొండ టౌన్ నవంబర్ 12, ప్రభాతవార్త:*

జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదిఎంపీ, రాజ్యసభ సభ్యులు కేశ్రీ దేవ్ సిన్హా జ్వాల అన్నారు. సర్దార్ వల్లభా య్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకు గాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్.జి కళాశాల మైదానంలో





ఏర్పాటు చేసిన"సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు. ఈ యూనిట్ మార్చ్ నాగార్జున డిగ్రీ కళాశాల నుండి బయలుదేరి గడియారం సెంటర్, ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి.ఎస్.పి శివరాం రెడ్డి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అక్బర్ అలీ, మై భారత్ స్టేట్ సభ్యులు అనుస్మాన్, ప్రసాద్ దాస్, యూత్ కో ఆర్డినేటర్ రాజేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు .